
ఆంధ్రజ్యోతి



కర్నూలు
జిల్లా వార్తలు
3
శనివారం 2 ఆగస్టు 2025

రైతు కళ్లలో ఆనందం

'అన్నదాత సుఖీభవ' అమలు



- మొదటి విడతగా రూ.136.38 కోట్లు రైతుల ఖాతాలకు జమ
- జిల్లాలో 2,77,752 మంది రైతులకు లబ్ధి
- లబ్ధిదారుల్లో ఆలూరు, పత్తికొండ ప్రాంత రైతులే అధికం
- నేడు ప్రారంభించనున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



ఆరుగాలం కష్టపడే అన్నదాతలకు కూటమి ప్రభుత్వం శుభవార్త అందించింది. రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎప్పుడెప్పుడా అని రెండు నెలలుగా ఎదురుచూస్తున్న 'అన్నదాత సుఖీభవ'కు మోక్షం లభించనుంది. శనివారం ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించేందుకు సర్వం సిద్ధం చేశారు. 'అన్నదాత సుఖీభవ' లబ్ధిదారుల ఎంపికపై ప్రభుత్వం పెద్ద ఎత్తున కసరత్తు చేసింది. ఏ ఒక్క రైతు నష్టపోకుండా అర్హులైన ప్రతి రైతుకు అందించేందుకు రెండు నెలలుగా శ్రమించి ఎంతో పకడ్బందీగా రైతుల జాబితాను సిద్ధం చేసింది. తొలి విడత జిల్లాలోని 2,72,752 మంది రైతులకు రూ.136.38 కోట్లు అందించనున్నారు. కరువు ప్రాంతాలైన ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాలకు చెందిన రైతులు ఎక్కువ లబ్ధి పొందనున్నారు.

కర్నూలు అగ్రికల్చర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరియనుంది. ఎన్నికల వేళ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. అందులో అత్యంత కీలకమైన అన్నదాత సుఖీభవ పథకం శనివారం ఆచరణలోకి రానుంది. కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకాన్ని కలుపుకుని రాష్ట్రప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకంతో అనుసంధానించి శనివారం తొలి విడత జిల్లాలోని 2,72,752 మంది రైతులకు రూ.136.38 కోట్లను రైతులకు అందించనున్నారు. పీఎం కిసాన్ పథకం ద్వారా కేంద్రం ఏటా ఇచ్చే రూ.6వేలకు మరో రూ.7,500 కలిపి రూ.13,500లను రైతుభరోసా పేరుతో గత వైసీపీ ప్రభుత్వం రైతులకు అందించింది.



ప్రజా ప్రభుత్వం ఒక్కో రైతుకు..

ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఒక్కో రైతుకు రూ.14వేలను అన్నదాత సుఖీభవ పేరుతో అందించేందుకు శ్రీకారం చుట్టింది. పీఎం కిసాన్‌తో అనుసంధానం చేసి కేంద్రం అందించే రూ.6వేలు కలిపి మొత్తం రూ.7వేలు ఇవ్వాలని నిర్ణయించింది. కేంద్రం ఏడాదిలో మూడు విడతలుగా ఒక్కోసారి రూ.2వేల వంతున రైతుల ఖాతాలో జమ చేస్తుండగా.. అదే రీతిలో రాష్ట్రప్రభుత్వం కూడా రూ.14వేలను మూడు విడతలుగా అందించాలని నిర్ణయించింది. ఈ ప్రకారం తొలివిడత నగదు జమలను ఆగస్టు 2నుంచి రైతుల ఖాతాలకు జమ చేయనున్నారు.

లబ్ధిదారుల ఎంపికపై కసరత్తు

'అన్నదాత సుఖీభవ' లబ్ధిదారుల ఎంపికపై ప్రభుత్వం పెద్దఎత్తున కసరత్తు చేసింది. ఏ ఒక్క రైతు నష్టపోకుండా అర్హులైన ప్రతి రైతుకు అందించేందుకు రెండు నెలలుగా శ్రమించి ఎంతో పకడ్బందీగా రైతుల జాబితాను సిద్ధం చేసింది. దీంతో మొదటి విడతలో పెద్దగా అభ్యంతరాలు చోటు చేసుకోలేదు. తొలుత వెబ్‌ల్యాండ్ ఆధారంగా మొత్తం రైతు కమతాలను గుర్తించి వారిలో పథకం నిబంధనల ప్రకారం అర్హత కలిగిన రైతులను గుర్తించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఆదాయపన్ను చెల్లింపుదారులు, ప్రజాప్రతినిధులను అర్హుల జాబితా నుంచి మినహాయించారు. ఆ తర్వాత ఒక కుటుంబంలో ఒకరికే లబ్ధి ఉండేలా కుటుంబ సర్వేను చేశారు. అదేవిధంగా ఆధార్‌తో అనుసంధానమైన బ్యాంకు అకౌంట్లను ఈకేవైసీ చేయించారు.

ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో..

కర్నూలు జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 2,72,752 మందిని అర్హుల జాబితాలో చేర్చారు. వీరందరికీ శనివారం రూ.7వేల చొప్పున మొత్తం రూ.136.38 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయనున్నారు. ఈకార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో భారీఎత్తున చేపట్టేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది.

నియోజకవర్గం	రైతులు	జమ కానున్న మొత్తం
కర్నూలు అర్బన్	295	రూ.0.15 లక్షలు
కోడుమూరు	35,082	రూ.17.526 కోట్లు
ఎమ్మిగనూరు	38,318	రూ.19.159 కోట్లు
ఆదోని	18,722	రూ.9.36 కోట్లు
మంత్రాలయం	41,992	రూ.20.996 కోట్లు
పత్తికొండ	54,774	రూ.27.387 కోట్లు
ఆలూరు	63,317	రూ.31.6585 కోట్లు
పాణ్యం ఓర్వకల్లు	20,287	రూ.10.1435 కోట్లు
కల్లూరు	2,72,752	రూ.136.38 కోట్లు

ఈ పట్టికను పరిశీలిస్తే కరువు ప్రాంతాలైన ఆలూరు, పత్తికొండ, నియోజకవర్గాలకు ఎక్కువ మంది రైతులు లబ్ధిదారులుగా చేరినట్లు స్పష్టం అవుతుంది.

పట్టుపట్టి... కొలువు కొట్టి..!

- కానిస్టేబుల్ ఫలితాలు విడుదల
- ఉమ్మడి జిల్లాలో 281 మంది ఎంపిక



కర్నూలు క్రైం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పోలీస్ శాఖలో చేరాలని పట్టుదలతో శ్రమించారు. కోచింగ్ సెంటర్లలో కొలువు కోసం శిక్షణ తీసుకున్నారు. మరికొందరు డబ్బులు లేక స్వయంగా సాధన చేశారు. సూర్యుడు ఉదయించక ముందే వందలాది మంది యువతీ, యువకులు మైదానాల్లో పరుగులు తీస్తూ సాధన చేశారు. ఎముకలు కొరికే చలి, మంచు దుప్పటి, వర్షాన్ని సైతం లెక్క చేయకుండా లక్ష్య సాధన కోసం ముందుకెళ్లారు. ఖాకీ చొక్కా ధరించి తలపై పోలీస్ టోపీ ధరించాలన్న లక్ష్యంతో సాధన చేసి ఉద్యోగాన్ని పొందారు. ఎలాగైతేనేం ఇష్టమైన కొలువు సాధించారు. కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదంటూ నిరూపించారు. రాత్రి, పగలు తేడా లేకుండా కష్టపడి చదివి తాము కలలుగన్న కొలువును చేజిక్కించుకున్నారు. శుక్రవారం విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన యువకులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

వివరాలు 5లో

ఓర్వకల్లు పారిశ్రామిక ప్రగతికి కృషి

కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు కలెక్టరేట్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ ద్వారా పారిశ్రామిక ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ కంపెనీ 413ఎకరాల్లో రూ.2,938 కోట్లు పెట్టుబడితో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంటు ద్వారా 1,030 మందికి ఉపాధి కల్పించే దిశగా త్వరలో ప్రారంభం కానుందన్నారు. రూ.285 కోట్లు పెట్టుబడితో 850 మందికి ఉపాధి కల్పించే దిశగా సిగాచి ఇండస్ట్రీస్ 25 ఎకరాల్లో ఏర్పాటు అవుతోందన్నారు. అలాగే ప్యూర్ ఎనర్జీ ద్వారా 105 ఎకరాల్లో ఎలక్ట్రిక్ వెహికల్స్ తయారు చేసేందుకు రూ.1,286 కోట్ల పెట్టుబడితో 1,200మందికి ఉపాధి కల్పించే దిశగా పురోగతిలో ఉందన్నారు. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఏర్పాటు కోసం 80 ఎకరాలు కేటాయించగా రూ.1,622 కోట్ల పెట్టుబడితో 1,200 మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు పడుతున్నాయన్నారు.

త్వరలో కొత్త పరిశ్రమలు

300 ఎకరాల్లో రూ.7వేల కోట్ల పెట్టుబడితో డ్రోన్ కార్పొరేషన్ ఏర్పాటు కానుందని, దీని ద్వారా వేయి మందికి ఉపాధి దక్కుతుందన్నారు. సోలార్ సెల్స్ తయారు చేసేందుకు అగస్త్య సోలార్ కంపెనీ ఆధ్వర్యంలో 111.66 ఎకరాల్లో రూ.7వేల కోట్ల పెట్టుబడితో వేయి మందికి ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు అవుతోందన్నారు. ఈ-మొబిలిటీ ఆధ్వర్యంలో 245.66 ఎకరాలలో బ్యాటరీ తయారీకి రూ.వేయి కోట్ల పెట్టుబడితో వెయ్యి మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో ఏర్పాటు కానుందన్నారు. అలాగే సెన్సోరెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో 25 ఎకరాలలో చిత్ర ఇమేజ్ అండ్ ఇన్‌ఫ్రా-రెడ్ మాడ్యుల్స్ తయారీకి రూ.1,057.92 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. దీని ద్వారా 622 మందికి ఉపాధి కల్పించనుందన్నారు. 100 ఎకరాల్లో రూ.1,500 కోట్ల పెట్టుబడితో సింథటిక్ ఆర్గానిక్ కెమికల్స్ తయారు చేసేందుకు సిగాచి ఇండస్ట్రీస్ ముందుకు వచ్చిందని, 980 మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో ఈ పరిశ్రమ ఏర్పాటు కానుందని కలెక్టర్ అన్నారు.

ఉరుకుంద దేవస్థానం హుండీ లెక్కింపు

- రూ.1.22 కోట్ల ఆదాయం
- ఆలయ డిప్యూటీ కమిషనర్ విజయరాజు



హుండీ లెక్కింపులో పాల్గొన్న సిబ్బంది

కౌతాళం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం హుండీని శుక్రవారం లెక్కించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్, ఈవో విజయరాజు తెలిపారు. శ్రావణమాసం మొదటి సోమవారం నుంచి గురువారం వరకు భక్తులు సమర్పించిన కానుకలను దేవస్థానపు కాలక్షేప మండపంలో లెక్కించారు. నగదు రూపంలో రూ.1,22,88,424, బంగారం 34 గ్రాములు, 600మిల్లి గ్రాములు, వెండి 23కిలోల 230 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో హుండీ పర్యవేక్షణ అధికారి వెంకటేష్, ఆదోని గ్రూపు ఆలయ పర్యవేక్షులు, ఆలయ అధికారులు మల్లికార్జున, వెంకటేశ్వరరావు, దేవాలయపు ఉప ప్రధాన అర్చకుడు మహదేవప్ప, అర్చకులు నాగరాజు స్వామి, శివన్న స్వామి, ఇండియన్ బ్యాంకు సిబ్బంది, అర్చకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో 3,500 కొత్త పింఛన్లు

దూదేకొండలో పింఛన్లు మంజూరు చేసిన కలెక్టర్ రంజిత్ బాషా, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు



పత్తికొండ మండలం దూదేకొండలో పింఛన్ పంపిణీ చేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా, ఎమ్మెల్యే శ్యాంబాబు

పత్తికొండ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆగస్టు నెలకు సంబంధించి 3,500 కొత్త పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ రంజిత్‌బాషా అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుతో కలసి పత్తికొండ మండలం దూదేకొండ గ్రామంలో కలెక్టర్ నూతన పింఛన్లను పంపిణీ చేశారు. సామాజిక పింఛన్లను వేగంగా పంపిణీ చేయడంలో కర్నూలు జిల్లా టాప్‌లో నిలుస్తోందన్నారు. గతంలో పింఛన్ తీసుకుంటూ మృతిచెందిన వారి భార్యలు, లేదా భర్తలకు ఈ నెల స్పౌజ్ పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కర్నూలు సమీపంలో చిన్నటేకూరు గ్రామానికి చెందిన ఇద్దరు వృద్ధ మహిళలకు వారి భర్తలకు వచ్చే పింఛన్‌తోనే కుటుంబం గడిచేదన్నారు. వారు చనిపోవడంతో ఆ వృద్ధ మహిళలకు ఆసరా లేకుండా పోయిందన్నారు. ఆ ఇద్దరి గురించి సీఎం చంద్రబాబుతో జరిగిన కాన్ఫరెన్స్‌లో చర్చించానన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అలాంటి వారిని ప్రభుత్వం గుర్తించి వెంటనే పింఛన్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భరత్ నాయక్, ఎంపీడీవో కవిత తదితరులు ఉన్నారు.

కర్నూలు కలెక్టరేట్: కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామంలో కురువ అంజినమ్మ, బోయ లక్ష్మీలతో పాటు మరో 11 మంది వితంతువులకు మంజూరైన పింఛన్లను కలెక్టరేట్‌లో కలెక్టర్ రంజిత్ బాషా అందజేశారు.

ఇ-నామ్ అమలుకు మరిన్ని సౌకర్యాలు

రెండో రోజు ఆదోని మార్కెట్‌లో ఢిల్లీ బృందం పర్యటన



టెండర్ కంప్యూటర్ హాల్‌ను పరిశీలిస్తున్న ఇ-నామ్ ప్రత్యేక బృందం సభ్యులు

ఆదోని అగ్రికల్చర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): రైతుల పంట ఉత్పత్తులకు పోటీతత్వం కలిగిన అధిక ధర అందించేందుకు మార్కెట్ కమిటీలలో ఇ-నామ్ అమలుకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఢిల్లీకి చెందిన ఇ-నామ్ ప్రత్యేక బృంద సభ్యులు వెల్లడించారు. రెండో రోజు కేంద్రం బృందం ఆదోని మార్కెట్‌లో పర్యటించింది. వ్యాపారులు, రైతులు తెచ్చిన పంట ఉత్పత్తులకు టెండర్ దాఖలు విధానం, తూకాలు, రైతులకు పంట ఉత్పత్తుల విక్రయ చెల్లింపులపై అధ్యయనం చేశారు. టెండర్ దాఖలలో కంప్యూటర్ ఆపరేటర్లకు పలు సూచనలు ఇచ్చారు. రోజు బిడ్డింగ్‌లో పాల్గొనే వ్యాపారుల గురించి ఆరా తీశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇ-నామ్ సర్వర్ 2.0 కొత్త వెర్షన్ అమలుకు కృషి చేస్తున్నాయన్నారు. రైతులకు ఆన్‌లైన్ చెల్లింపులు చేయాలని సూచించారు. కమీషన్ ఏజెంట్లు, వ్యాపారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. కడప మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లావణ్య, మార్కెట్ యార్డ్ కార్యదర్శి కల్పన, సహాయ కార్యదర్శి శాంత కుమార్, సూపర్‌వైజర్లు మోహన్ రెడ్డి, నాగరాజు ఆనంద్ ఉన్నారు.

ఏపీ బ్రాండ్ ఇమేజ్ రెట్టింపు

- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్
- అధినేత చంద్రబాబు, యువనేత లోకేశ్‌తో సింగపూర్ పర్యటన మరవలేని అనుభూతి

4

వడ్డీ వ్యాపారిపై కొరడా

- సెర్చ్ వారెంట్‌తో ఇంటిపై పోలీసుల దాడులు
- రికార్డులు స్వాధీనం
- బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు

5

ప్రతి పనికి పైసా వసూల్



జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు.. సీఎంరిలీఫ్ ఫండ్ నిధులు.. కారుణ్య నియామకాలు ఇలా ఎలాంటి పనులు కావాలన్న ఆర్డీవో కార్యాలయం నుంచి ధృవ పత్రాలు కావాల్సిందే. ఇవే కాదు ఇంకా చాలా పనులు ఆర్డీవో కార్యాలయంతో ముడిపడి ఉంటాయి. వీటిని ఆసరాగా చేసుకున్న అక్రమార్కులు అవినీతికి పాల్పడుతున్నారు. వసూళ్ల పర్వానికి శ్రీకారం చుట్టారు. ప్రతి పనికి పైసలు వసూలు చేయడంతో ప్రారంభించారు. పనికో రేటు పెట్టుకొని బాధితులు, ప్రజల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. అవినీతికి అడ్డాగా ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయం మారింది. విసిగి వేసారిన బాధితులు గురువారం ఏసీబీకి ఆశ్రయించగా అక్రమార్కుడిని ఏసీబీ వల వేసి పట్టుకున్నది. దందా నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తున్న ఓఅధికారికి ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

- అవినీతికి కేరాఫ్‌గా మారిన ఆర్డీవో కార్యాలయం
- పనులు కావాలంటే పైసలివ్వాల్సిందే..
- వసూళ్లు పర్వంలో ఆ ఇద్దరిదే కీలకపాత్ర
- సీఎం రిలీఫ్ ఫండ్, కారుణ్య నియామకాలను కూడా వదలని అక్రమార్కులు

నందికొట్కూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఆ కార్యాలయంలో ప్రతి పనికి పైసల్ వసూల్ చేస్తున్నారు. పైసలివ్వనిది అక్కడ ఏ పని కూడా కాదు. అవినీతికి అడ్డాగా ఆర్డీవో కార్యాలయం మారింది. ప్రతి పనికో రేటును విధించి రైతులను, బాధితులను పదేపదే తమ చుట్టూ తిప్పుకుంటున్నారనడానికి గురువారం జూపాడుబంగ్లా వద్ద ఏసీబీ వలలో సీనియర్ అసిస్టెంట్ రమేష్ చిక్కడమే ఇందుకు ఒక నిదర్శనం. డివిజన్‌తోపాటు ఆయా మండలాల్లో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను మొదలుకొని, భూముల మ్యుటేషన్, ఆర్‌వోఆర్‌లలో మార్పు, తహసీల్దార్ లేఖలు, రెగ్యులైజేషన్, ఫైనాన్స్ స్టేటస్ సర్టిఫికేషన్ ఇలా ఒక్కొక్క దానికి ఒక్కొక్క రేటును నిర్ణయించి వసూళ్లు చేస్తున్నట్లు పలు ఆరోపణలున్నాయి. ఫైనాన్స్ స్టేటస్ సర్టిఫికేషన్ కోసం రూ.30 వేలు వసూళ్లు చేసినట్లు తెలుస్తోంది. చివరకు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న బాధితుల నుంచి కూడా డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు సమాచారం. ఓ అధికారి నేరుగా తన ఫోన్‌పే నెంబర్‌ను బాధితులకు ఇచ్చి నగదును తీసుకుంటున్నారన్నది విశ్వసనీయ సమాచారం.

అక్రమార్కులు విధించిన రేట్లు

- జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు రూ.10వేల నుంచి రూ.20 వేలు వసూళ్లు చేస్తున్నట్లు సమాచారం. నోఅర్నింగ్ మెంబర్ సర్టిఫికెట్ కోసం రూ.50వేలు నుంచి రూ.లక్ష వరకు సమర్పించుకోవాల్సిందే. ల్యాండ్ కన్వర్షన్‌కు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.
- మిడ్తూరు మండలంలో ఓపెట్రోల్ బంకును విజిట్ చేసేందుకు లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు. పగిడ్యాల మండలంలో ఓ గ్రామంలో పనిచేస్తున్న వీఆర్వో గుండెపోటుతో మృతిచెందితే ఆయన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం ఉద్యోగం ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.
- డివిజన్‌లోని ఓ మండల కార్యాలయంలో అటెండర్ మృతి చెందితే అతడి కుమారుడుకి ఉద్యోగం ఇవ్వడానికి రూ.50వేలు డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. చేసేదేమి లేక డబ్బులు ఇచ్చి తెచ్చుకున్నట్లు రెవెన్యూ వర్గాల సమాచారం.
- ఆత్మకూరు ఆర్టీసీ డిపోలో ఓఉద్యోగి చనిపోతే అతడి కుమారునికి నోఅర్నింగ్ మెంబర్ సర్టిఫికెట్ కోసం డబ్బులు డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. మిడ్తూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళా రైతుకు చెందిన ఎకరా పొలాన్ని ఆమెకు తెలియకుండా ఆమెకుమారుడు తనపేరును ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. ఆ తర్వాత విషయం తెలుసుకున్న ఆమె కుమారుడి పేరును తొలగించి ఆమె పేరును తిరిగి ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవడానికి వెళ్లితే డబ్బులు డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది.

మిగతా 4వ పేజీలో

పీఆర్ ఇన్‌చార్జి ఎస్ఈగా ఈ.మద్దన్న

- ఉత్వర్వులు జారీ చేసిన ఈఎన్‌సీ బాలునాయక్

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా పంచాయతీరాజ్ ఇన్‌చార్జి సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా కర్నూలు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మద్దన్న నియమితులయ్యారు. ఈ మేరకు ఆ శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ బాలునాయక్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ఈగా పని చేస్తున్న వి.రామచంద్రారెడ్డి గురువారం పదవీవిరమణ పొందారు. ఈ మేరకు ఇన్‌చార్జి ఎస్ఈగా మద్దన్న బాధ్యతలు చేపట్టారు.





శ్రావణం.. వ్రతాల మాసం

- పర్వదినాల సమాహారం
- వ్రతాలు, పూజలకు ప్రత్యేకం



కొలిమిగుండ్ల, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): హిందువులకు అత్యంత పవిత్రమైన పర్వదినాల సమాహారం శ్రావణ మాసం. శ్రావణమాసం వచ్చిందంటే చాలు ప్రతి ఇంట్లోనూ వ్రతాలకు శ్రీకారం చుడతారు. మంగళగౌరిని పూజించి, వరలక్ష్మీదేవిని అర్చించి తమ సౌభాగ్యాన్ని కలకాలం నిలుపుకోవాలని ముత్తయిదువులకు ఘనంగా నోములు చేస్తారు. ఒక్క శ్రావణమాసంలోనే ఇలాంటి గొప్ప ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుంది. ఎన్నో ఆధ్యాత్మిక పూజలు, నోములు, వ్రతాల నిర్వహణకు ఈ మాసం అనుకూలంగా ఉంటుంది.

శ్రావణమాసం ప్రారంభం కావడంతో జిల్లా వ్యాప్తంగా హైందవ సమాజంలో సందడి నెలకొంది. ఆలయాలు నూతన శోభను సంతరించుకోగా, వివాహాలు, వివిధ రకాల శుభకార్యాలు జోరందుకున్నాయి. శ్రీమహా విష్ణువు జన్మ నక్షత్రం శ్రవణం. ఆపేరుతో వచ్చే మాసం కావడంతో మహాలక్ష్మీకి ఎంతో ఇష్టమైన మాసం. ఈమాసంలో లక్ష్మీదేవిని పూజిస్తే సిరి సంపదలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని మహిళలకు అపారనమ్మకం. మానవులే కాక సకల దేవతలు కూడా మహాలక్ష్మీని పూజించి అనుగ్రహం పొందారని మన పురణగాథలు చెబుతున్నాయి. ఈ మాసంలో వరలక్ష్మీ వ్రతాలు, మంగళగౌరీ నోములు అత్యంత పవిత్రతో నిర్వహిస్తారు.

వరుస ముహూర్తాలు: హిందువులకు అత్యంత పవిత్రమైన శ్రావణమాసం వివాహాది శుభకార్యాలకు వేదికగా మారుతుంది. పెళ్లిళ్లు, గృహ ప్రవేశాలు ఇలా అనేక శుభకార్యాలను అధికంగా జరుపుకుంటారు. ఆగస్టు 1న ప్రారంభమైన శుభముహూర్తాలు 2, 3, 5, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 17 వరకు వరుసగా శుభ ముహూర్తాలు ఉన్నట్లు వేద పండితులు వెల్లడిస్తున్నారు.

16న శ్రీకృష్ణాష్టమి : ఈ మాసంలో మరో అత్యంత పవిత్రమైన పర్వదినం శ్రీకృష్ణాష్టమి. హిందువుల ఆరాధ్యదైవంగా భావించే శ్రీకృష్ణుడు శ్రావణమాసంలో జన్మించాడని హిందువుల అపార నమ్మకం. ఈసందర్భంగా శ్రీకృష్ణుడి ప్రతిమల ఊరేగింపు, చిన్నారులకు శ్రీకృష్ణ వేషాధారణలు, ఉట్టి కొట్టు కార్యక్రమాలు, గ్రామోత్సవాలతో పెద్ద ఎత్తున భక్తి భావం ఉప్పొంగుతుంది.

8న వరలక్ష్మీ వ్రతం : శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం కావడంతో అత్యంత పవిత్రంగా భావించి, వరలక్ష్మీ వ్రతాలు ఆచరిస్తారు. అత్యంత నియమ నిష్టలతో ఇళ్లలోనూ, ఆలయాల్లోనూ వరలక్ష్మీ వ్రతాలను పాటిస్తారు.



9న రాఖీ పౌర్ణిమ : రాఖీ పౌర్ణిమ రోజునే హయగ్రీవ జయంతి వేడుకలను జరుపుకుంటారు. తోబుట్టువుల మధ్య అనుబంధానికి ప్రతీకగా ఈ పర్వదిన్నాన్ని జరుపుకుంటారు. అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు సూచకంగా రక్షా భంధన్ కట్టి వేడుకలు చేస్తారు. ఇలా శ్రావణ మాసంలోని ప్రతి రోజునూ అత్యంత పవిత్రంగా భావించి, హిందువులు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు.



ప్రతి పనికి పైసా వసూల్



3వ పేజీ తరువాయి

- ఒక వ్యక్తి మృతి చెందితే అతని కుమారులు మరణ ధ్రువపత్రం కోసం దరఖాస్తు చేసుకున్నారు. కార్యాలయంలో ఓ అధికారి రూ.50 వేలు ఇస్తేనే చేస్తానని చెప్పడంతో... చేసేదేమి లేక రూ.40 వేలు నగదు ఇచ్చి ధ్రువపత్రం తీసుకున్నారు.
- పొలాల కొలతలకు రైతులు కాళ్లరిగేలా తిరిగినా పనులు కావడం లేదు. ముందుగా చేతులు తడిపిన వారికి మాత్రమే పనులు జరుగుతున్నాయి. ఎకరానికి రూ.5వేల నుంచి రూ.10 వేల వరకు వసూళ్లకు పాల్పడుతున్నారు. కొందరు మండల సర్వేయర్లు ప్రైవేటు సర్వేయర్లను పంపించి వసూళ్లకు పాల్పడుతున్నారు.

ఇద్దరు వ్యక్తుల ఆధ్వర్యంలోనే దందా..

ఆ కార్యాలయంలో ఇద్దరు వ్యక్తుల ఆధ్వర్యంలో ఈ తతంగమంతా జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నందికొట్కూరు మండలంలో ఓగ్రామానికి వీఆర్వోగా పనిచేస్తున్న వ్యక్తిని వసూళ్ల దందా కొనసాగించేందుకు తనను రిలీవ్ చేయకుండా అక్కడే నియమించుకొన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతఏడాది నుంచి కార్యాలయంలో జరిగిన మ్యుటేషన్లు, ఆర్వోఆర్ కేసులు, జనన మరణ ధృవీకరణ, ల్యాండ్ కన్‌వర్షన్ వివరాలను పరిశీలిస్తే కార్యాలయంలో జరిగిన అవినీతి బట్టబయలు అయ్యే అవకాశం ఉన్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. దందా నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తున్న ఓ అధికారికి ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బళ్లారిలో దాదాపు 5 ఎకరాల పొలం, జూపాడుబంగ్లాలో 20ఎకరాలు భూమి, కర్నూలులో రెండు అపార్టుమెంట్లు, ఒక విల్లాతో పాటు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఏపీ బ్రాండ్ ఇమేజ్ రెట్టింపు

- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దిగ్గజ సంస్థల ఆసక్తి
- అధినేత చంద్రబాబు, యువనేత లోకేశ్‌తో సింగపూర్ పర్యటన మరవలేని అనుభూతి
- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్



కర్నూలు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రప్రదేశ్ అంటే ఒక బ్రాండ్. అలాంటి ఇమేజ్‌ను గత వైసీపీ ప్రభుత్వ సర్వనాశం చేసింది. మళ్లీ ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. సీఎం చంద్రబాబును చూసి దిగ్గజ సంస్థలు ఏపీ వైపు చూస్తున్నాయి. దీంతో ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెరిగింది.' అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, పురపాలక శాఖ మంత్రి నారాయణలతో కలసి ఐదు రోజుల సింగపూర్ పర్యటన ముగించుకుని గురువారం రాత్రి ఆయన కర్నూలుకు చేరుకున్నారు. సింగపూర్‌లో అధికారిక పర్యటన విశేషాలను శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'కి తెలియజేశారు. 2014-19 మధ్య కాలంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సింగపూర్ దిగ్గజ సంస్థలు ముందుకు వచ్చాయి. కార్యరూపం దాల్చాల్సిన సమయంలో వైసీపీ ప్రభుత్వం రావడం, జగన్ విధానాలతో ఏపీ బ్రాండ్ ఇమేజ్ సర్వనాశనం చేయడంతో వెనక్కి తగ్గడమే కాకుండా, ఏపీలో పెట్టుబడులు పెట్టకూడదని ఆ దేశం నిర్ణయం తీసుకుందని తెలిపారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో తమ బృందం ఐదు రోజుల పర్యటనతో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సింగపూర్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు ఆత్మవిశ్వాసం పెరిగిందని, దగ్గజ సంస్థలు ముందుకు వస్తున్నాయని వివరించారు.

వరుస భేటీలు.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు

సింగపూర్ అధ్యక్షుడు ధర్మన్ షణ్ముగరత్న సహా ఆ దేశ మంత్రులు, ప్రభుత్వాధినేతలు, ఉన్నతాధికారులు, దిగ్గజ సంస్థలు, పారిశ్రామికవేత్తలు, బ్యాంకర్లతో పవర్ పాయింట్ ప్రజంటేషన్లతో రాష్ట్రంలో అపార వనరులు, వ్యాపార, పారిశ్రామిక అభివృద్ధికి ఉన్న అవకాశాలును సీఎం చంద్రబాబు వివరించారు. పెట్టుబడులతో వచ్చి ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని చంద్రబాబు పిలుపుతో పలు దిగ్గజ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపాయి. 25-30 వరకు సమావేశాలు, సింగపూర్ ప్రభుత్వాధినేతలో ఆరు హైలెవల్ భేటీలు, మూడు రౌండ్ టేబుల్ సమావేశాలు, స్పోర్ట్స్ సిటీ, పెట్రోకెమికల్ యూనిట్, పోర్టును క్షేత్రస్థాయి పరిశీలన చేశాం. సింగపూర్ హౌసింగ్ నిర్మాణాలను పరిశీలించాం. సీఎం చంద్రబాబు, ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్‌తో ఐదు రోజులు సింగపూర్ అధికారిక పర్యటన మరువలేని అనుభూతిని ఇచ్చింది.

ఏపీపై ఆత్మవిశ్వాసం



సీఎం చంద్రబాబు, లోకేశ్‌తో కలసి సింగపూర్ దేశాధ్యక్షుడు ధర్మన్ షణ్ముగ తర్నంతో మంత్రి టీజీ భరత్

సింగపూర్ పర్యటనతో భాగంగా సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, నారాయణలతో కలసి ఆదేశ అధ్యక్షుడు ధర్మన్ షణ్ము గరత్నంతో భేటీ, ఆదేశ మంత్రి టాన్ సీ లెంగ్‌తో సమావేశమయ్యాం. సింగపూర్ దిగ్గజ సంస్థల సీఈవోలతో ప్రత్యేక సమావేశం సీఎం చంద్రబాబు నిర్వహించారు. సింగపూర్‌లోని జురాంగ్ పెట్రోకెమికల్ ఐలాండ్‌లో నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో అధినేత చంద్రబాబుతో కలసి హాజరయ్యాను. సమావేశం ఏదైనా, భేటీ ఎవరితో నిర్వహించినా ఏపీ పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రం సుదీర్ఘ సముద్రతీరం అభివృద్ధికి ముఖద్వారం కావడంతో పోర్టులు, వాటి ఆధారిత పరిశ్రమలు, షిప్‌యార్డులు, పర్యటక కేంద్రాల అభివృద్ధికి అవకాశాలపై వివిధ కంపెనీల సీఈవోల సమావేశంలో చంద్రబాబు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు వారు ఫిదా అయ్యారు. ఏపీపై ఆత్మవిశ్వాసం పెరిగిందని, పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. వారితో నిత్యం ఫాలోఅప్ చేస్తూ పెట్టుబడులు రాబట్టేందుకు పరిశ్రమల మంత్రిగా నా వంతు కృషి చేస్తా.

ఈ పర్యటన ఓ సిలబస్

యువ పారిశ్రామికవేత్తగా పలు దేశాల్లో పర్యటించిన అనుభవం ఉన్నా, సీఎం చంద్రబాబు, మంత్రులతో కలసి ఓ మంత్రిగా సింగపూర్ పర్యటన నాకు ఓ సిలబస్‌గా మారింది. ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఆ దేశ అధ్యక్షుడు ధర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాని, ప్రస్తుత మంత్రి లీ సైన్ లూంగ్, గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ సంస్థ సీఈవో బ్రాన్‌యే, విల్మర్ ఇంటర్నేషనల్ సంస్థ అధిపతి రాహుల్, ఏఐ సింగపూర్ సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మోహన్ కంకణవల్లి తదితరులతో సీఎం చందబాబు నిర్వహించిన వరుసల భేటీలు, గూగుల్ క్లౌడ్ డైరెక్టర్ డ్రూ బ్రైన్స్‌తో ఐటీ మంత్రి నారా లోకేశ్ నిర్వహించిన సమావేశాల్లో పాల్గొన్నా. ఇవే కాదు.. ఐదు రోజుల పర్యటనలో సింగపూర్‌లోని జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్‌ను చంద్రబాబుతో కలసి పరిశీలించాం. ఆంధ్రా-సింగపూర్ బిజినెస్ ఫోరం భేటీలో ఎన్నో విషయాలు నేర్చుకున్నా.



సింగపూర్ ఎనర్జీ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్ సీ లెంగ్‌తో సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, నారాయణతో కలసి టీజీ భరత్

దున్నేస్తున్నారు..



తర్తూరు గ్రామ పొలిమేరలో మొక్కజొన్న పైరును దున్నేస్తున్న రైతు ఖాజా

అడపాదడపా కురిసిన వర్షానికి బోరుబావులు, మెట్టప్రాంతాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంట ఎండుముఖం పట్టింది. పంట సాగుచేసి 50రోజుల్లో వర్షాలు కురవపోవడంతో పైర్లు ఎండుముఖం పట్టడంతో రైతులు పైరు బతికించుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. 15రోజుల క్రితం తంగడంచ గ్రామంలో ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చి మొక్కజొన్న పంటను కాపాడుకునే ప్రయత్నం చేశారు. కౌలు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఎకరాకు రూ.20వేల చొప్పున కౌలుకు తీసుకుని పెట్టుబడి ఖర్చు ఎకరాకు రూ.10వేలు ఖర్చుపెట్టి పంట కళ్లముందే వర్షంలేక, బోర్లలో నీరులేక ఎండి పోతుంటే రైతులు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం మండలంలోని తర్తూరు గ్రామానికి చెందిన కౌలు రైతు ఖాజా ఐదెకరాల్లో సాగుచేసిన మొక్కజొన్న ఎండుముఖం పట్టడంతో ట్రాక్టర్‌తో పొలాన్ని దున్నేశారు.

- జూపాడుబంగ్లా (ఆంధ్రజ్యోతి)

అమ్మ పేరుతో ఒక మొక్క

కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు యశోదాబాయి



మొక్క నాటుతున్న కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు యశోదాబాయి

కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు యశోదాబాయి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయం, సంచార దళ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజు వారీ విధులు, వార్షిక లక్ష్యాలు, రూపొందించిన ప్రణాళికలు, వాటి అమలు తదితర వాటిపై ఆరా తీశారు. అనంతరం యశోదాబాయి మాట్లాడుతూ జిల్లాలో పచ్చదనాన్ని మరింత వృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 4.80 లక్షల మొక్కలను నాటేందుకు సిద్ధంగా ఉంచామని, ఆసక్తి కలిగిన వారు వాటిని ఉచితంగా పొందవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపులో భాగస్వాములు కావాలని, తల్లి పేరుతో మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని తెలిపారు. మొక్కల పెంపకం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో పి.శ్యామల, ఎఫ్‌ఆర్‌వో విజయ్‌కుమార్, తేజస్విని, రమణారెడ్డి, లక్ష్మయ్య, ఓబులేసు, రేణుక పాల్గొన్నారు.

తెలుగు చలన చిత్ర పరిశ్రమకు

అవార్డులు రావడం సంతోషదాయకం

రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్



కర్నూలు కల్చరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులు తెలుగు సినీ పరిశ్రమకు రావడం చాలా సంతోషంగా ఉందని రాజ్యసభ మాజీ సభ్యుడు, ఏపీ తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ ఫౌండర్ చైర్మన్ టీజీ వెంకటేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్తమ తెలుగు చిత్రంగా 'భగవత్ కేసరి' చిత్రానికి జాతీయ అవార్డు దక్కడం పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జాతీయ ఉత్తమ స్క్రీన్‌ప్లే రైటర్‌గా, బెస్ట్ స్టంట్ డైరెక్టర్‌గా 'హనుమాన్' చిత్రం, అలాగే 'బలగం', 'బేబీ' చిత్రాలకు ఉత్తమ గేయం, ఉత్తమ గాయకుడు అవార్డులు, ఉత్తమ బాలనటిగా సుకృతి వేణి (దర్శకుడు సుకుమార్ సుపుత్రిక) 'గాంధీతాత చెట్టు' అనే చిత్రం ద్వారా ఉత్తమ బాలనటిగా ఎంపిక అవడం అభినందనీయమని తెలిపారు. అలాగే 71వ జాతీయ చలనచిత్ర అవార్డులు గెలుచుకున్న నటీనటులకు, రచయితలకు, సాంకేతిక నిపుణులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామని టీజీ వెంకటేశ్ పేర్కొన్నారు.

అంధులు ఆత్మస్థైర్యంతో ఉండాలి

- బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి
- 16 ఏళ్లుగా సొంత నిధులతో పింఛన్లు



అంధులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

బనగానపల్లె, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): అంధులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి కోరారు. తన తల్లిదండ్రుడు బీసీ గురెడ్డి, బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం ఆయన శుక్రవారం అంధులకు స్థానిక సొంత నిధులతో పింఛన్లను అందజేశారు. 16 సంవత్సరాలుగా అంధులు, నిరాశ్రయులకు ఆయన రూ.500 చొప్పున ప్రతి నెలా 160 మందికి సొంత డబ్బులతో పింఛన్లను అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీన అంధులు, నిరాశ్రయులకు క్రమం తప్పకుండా పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో అంధులు మానసిక ఒత్తిడికి గురికాకుండా మనోధైర్యంతో ముందుకు వెళ్ళాలన్నారు. నేటి ఆధునిక యుగంలో ఎంతోమంది యువత వైకల్యాన్ని జయించి ఐఏఎస్ ఉద్యోగాలతో పాటు పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతున్నారన్నారు. అంధులు కూడా మనోధైర్యం కోల్పోకుండా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సెప్టెంబరు నెల నుంచి ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా మరికొంతమంది అంధులను గుర్తించి వారికి పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. వందశాతం అంధులుగా ఉన్న వారు ఎవరైనా ఉంటే 94417 61780 సెల్ నంబర్‌ను సంప్రదించాలని బీసీ రాజారెడ్డి కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు

కర్నూలు ఎడ్యుకేషన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాలల ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో శామ్యూల్ పాల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తుదారులు రెగ్యులర్ సర్వీసు ఉండి, ఎలాంటి నేర ఆరోపణలు ఉండరాదన్నారు. ప్రతిపాదనలతో పాటు నేరారోపణలు కేసులు లేవని ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలన్నారు. గతంలో అవార్డు పొందిన వారు దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులన్నారు ఈ నెల 8వ తేదీలోపు దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

జిల్లా స్థాయి గేమ్స్ సెక్రటరీ

పోస్టుల భర్తీకి దరఖాస్తులు

కర్నూలు ఎడ్యుకేషన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): 2025-26 విద్యా సంవత్సరానికి గానూ జిల్లా స్థాయి గేమ్స్ సెక్రటరీ పోస్టుల భర్తీకి సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు డీఈవో శామ్యూల్‌పాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామక ప్రక్రియ మెరిట్ ఆధారంగా కొనసాగుతుందన్నారు. ఆసక్తి, అర్హత గల వ్యాయామ ఉపాధ్యాయులు, మండల, ఉప విద్యాశాఖ అధికారుల ద్వారా ఈ నెల 4వ తేదీలోగా దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

పాలిటెక్నిక్ కోర్సులో స్పాట్ అడ్మిషన్లు

కర్నూలు ఎడ్యుకేషన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): బి.తాండ్రపాడు పుల్లారెడ్డి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో బయో మెడికల్ ఇంజనీరింగ్ అప్లయిడ్ ఎలక్ట్రానిక్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ కోర్సుల్లో మిగిలిన సీట్లకోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్ శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. పాలిసెట్ రాసినా, రాయని విద్యార్థులు కూడా హాజరయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 5న ఉదయం 11 గంటలకు విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు పది, టీసీ, స్టడీ, ఆదాయ, కుల సర్టిఫికెట్లు, పాలిసెట్ ర్యాంక్ కార్డు రెండు ఫొటోస్టాట్ సెట్లతో హాజరు కావాలన్నారు

హంద్రీనీవా ద్వారా చెరువులకు
పూర్తిస్థాయిలో నీరు: ఎమ్మెల్యే



పందికోన రిజర్వాయర్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

పత్తికొండ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): హంద్రీనీవా ద్వారా 68 చెరువులతో పాటు మిగిలిన ట్యాంకులకు నీరు అందిస్తామని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ రంజిత్‌బాషాతో కలసి ఎమ్మెల్యే పత్తికొండ మండలంలో పర్యటించారు. కనకదిన్నె వద్ద నిర్మాణంలో ఉన్న టమోటా ప్రాసెసింగ్ యూనిట్ పనులను పరిశీలించారు. పనులను వేగవంతంచేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. దూదెకొండ ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. అక్కడ 6వ తరగతిలో పాఠ్యాంశాలపై కలెక్టర్ విద్యార్థులను ప్రశ్నలు అడిగారు. మధ్యాహ్న భోజనానికి కట్టెల పొయ్యి వాడకూడదని, గ్యాస్‌ని వినియోగించాలని ఆదేశించారు. అనంతరం పందికోన రిజర్వాయర్ కుడికాలువ రెగ్యులేటర్‌ను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న ఆయన వార్డులలో తిరుగుతూ ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ పందికోన రిజర్వాయర్ స్లూయిస్, రివిట్‌మెంట్‌తోపాటు పెండింగ్ పనులు పూర్తిచేసేందుకు రూ.250 కోట్లు అవసరం అవుతాయన్నారు. ఆ మేరకు ప్రభుత్వానికి ప్రభుత్వానికి నివేదికలు పంపామన్నారు. ఆ పనులు పూర్తయితే ప్రస్తుతం కుడి, ఎడమ కాలువలద్వారా అందించాలనుకున్న 68వేల ఎకరాలతోపాటు మరో 40వేల ఎకరాలకు అదనంగా సాగునీరు ఇచ్చే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భరత్‌నాయక్, తహసీల్దార్ హుసేన్‌సాహెబ్, ఎంపీడీఓ కవిత, వైద్యాధికారి కల్పన, నాయకులు సాంబశివారెడ్డి, ప్రమోద్‌కుమార్‌రెడ్డి, వెంకటపతి, కడవల సుధాకర్, తిరుమలేష్‌గౌడ్, పరమేష్‌నాయుడు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు, డోన్‌లో రైల్వే జీఎం ఆకస్మిక పర్యటన

● అభివృద్ధి పనుల పరిశీలన



కర్నూలు రైల్వేస్టేషన్ అభివృద్ధి ప్లాన్‌ను పరిశీలిస్తున్న జనరల్ మేనేజర్ సంజయ్‌కుమర్ శ్రీవాత్సవ

కర్నూలు రూరల్/ డోన్‌రూరల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): కర్నూలు, డోన్ రైల్వే స్టేషన్‌ను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాత్సవ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం ఉదయం సికింద్రాబాద్ నుంచి హైదరాబాద్ రైల్వే డివిజనల్ మేనేజర్ లోకేశ్ వైష్ణోయ్‌తో కలిసి ఆయన ప్రత్యేక రైలులో బయలుదేరి నేరుగా డోన్ రైల్వేస్టేషన్‌కు వెళ్లారు. డోన్ రైల్వేస్టేషన్ పరిశీలించి అక్కడి నుంచి కర్నూలు సిటీ రైల్వేస్టేషన్‌కు ఉదయం 9గంటలకు చేరుకున్నారు. రైల్వేస్టేషన్‌లో అమృత్ భారత్ స్టేషన్ కింద జరుగుతున్న పలు రైల్వే అభివృద్ధి పనులను జనరల్ మేనేజర్ పరిశీలించారు. వెంకటరమణ కాలనీ వైపు ఎంట్రీగేట్, అటువైపు నుంచి స్టేషన్ ముఖద్వారం దాకా బ్రిడ్జి, స్టేషన్ ముఖద్వారం ఆవరణలో జరుగుతున్న పునరాభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం కర్నూలు రైల్వేస్టేషన్ నుంచి కర్నూలు మండలం పంచలింగాల గ్రామ శివారులో జరుగుతున్న రైల్వేవర్క్‌షాపునకు వెళ్లి పనులను పరిశీలించారు. అక్కడి నుంచి జోగుళాంబ రైల్వేస్టేషన్‌కు బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట రైల్వే జీఎం టు సెక్రటరి శ్రీనివాస్ మల్లాడి, రైల్వే చీఫ్ ఇంజనీర్ నాగభూషణం, సాంబశివరావు, డివిజన్ స్థాయి అధికారులు, కర్నూలుసిటి రైల్వేస్టేషన్ శేషఫణి, సీసీఐ మున్నాజీరావు తదితరులు ఉన్నారు.

మహిళల రక్షణే ధ్యేయం

- మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఉపేంద్రబాబు



ఎస్పీని కలిసిన నూతన డీఎస్పీ ఉపేంద్రబాబు

కర్నూలు క్రైం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మహిళల రక్షణే ధ్యేయంగా పనిచేస్తామని మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబు వెల్లడించారు. శుక్రవారం ఆయన కర్నూలు నగరంలోని మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు పోలీస్ కార్యాలయంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మిగనూరు డీఎస్పీగా పని చేస్తున్న ఈయన ఇటీవల జరిగిన బదిలీల్లో కర్నూలుకు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న డీఎస్పీ కె.శ్రీనివాసాచారి గుంతకల్లు రైల్వేకి బదిలీ అయ్యారు. డీఎస్పీ ఉపేంద్రబాబు స్వస్థలం అనంతపురం పట్టణం. 1995 బ్యాచ్‌కు చెందిన ఈయన ఎస్‌ఐగా పోలీసు శాఖలో చేరారు. ఆళ్లగడ్డ, ఆత్మకూరు, పాణ్యం, నంద్యాల ట్రాఫిక్, దొర్నిపాడు, ప్యాపిలి, ఉలిందకొండ, హోళగుంద పోలీస్ స్టేషన్లలో పని చేశారు. సీఐగా అనంతపురం పీటీసీకి, కర్నూలు వన్‌టౌన్‌లో, సీఐడీలో 7 సంవత్సరాలు, సీసీఎస్‌లో 4 సంవత్సరాలు పని చేశారు. అలాగే డీఎస్పీగా అనకాపల్లిలో, ఎమ్మిగనూరులో పని చేశారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం డీఎస్పీ ఉపేంద్రబాబు మాట్లాడుతూ మహిళలు, బాలికలపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి అరికట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. శక్తియాప్, శక్తి వాట్సాప్ గురించి మహిళా చట్టాలపై కళాశాలల్లో, పాఠశాలల్లో మహిళల భద్రతే లక్ష్యంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

బాలుడిని రక్షించారు

● తల్లి మందలించిందన్న మనస్తాపంతో నదిలో దూకే ప్రయత్నం

● అడ్డుకొని ఎస్‌ఐకి అప్పగించిన ప్రజలు

బండిఆత్మకూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): తల్లి మందలించిందన్న మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం చేసుకునేందుకు వచ్చిన బాలుడిని ప్రజలు కాపాడారు. వివరాలివీ.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలుడు హైస్కూల్‌లో ఆరో తరగతి చదువుతున్నాడు. విద్యార్థి తండ్రి లేరు. బడికి వెళ్లాలని విద్యార్థి తల్లి సూచించింది. అయితే ఇంటి నుంచి బడికి అని వచ్చి సంతజూటూరు పికప్ ఆనకట్ట వద్ద నదిలో దూకాలనే ప్రయత్నంలో ఉండగా విచారించి చేపల వేటగాళ్లు, కూలీలు, ప్రజలు అబ్బాయిని పట్టుకుని ఎస్‌ఐ జగన్మోహన్‌కు సమాచారం ఇచ్చి, అనంతరం ఎస్‌ఐకి బద్రికి అప్పగించారు. విచారించి తల్లికి అప్పగిస్తామని ఎస్‌ఐ తెలిపారు.



ఎస్‌ఐకి బాలుడిని అప్పగిస్తున్న ప్రజలు

పట్టుపట్టి... కొలువు కొట్టి..!

● కానిస్టేబుల్ ఫలితాలు విడుదల ● ఉమ్మడి జిల్లాలో 281 మంది ఎంపిక

కర్నూలు క్రైం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఇటీవల నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ రాత పరీక్షల ఫలితాలు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 285 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశారు. 2022 జనవరి 22న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల్లో 281 మంది అభ్యర్థులు సివిల్ కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికయ్యారు. ఒక్క గోనెగండ్ల మండలంలోనే 16 మంది అభ్యర్థులు, కోసిగిలో 14 మంది అభ్యర్థులు అత్యధికంగా ఈ పోస్టులకు ఎంపిక కావడం విశేషం. అలాగే కర్నూలు డయల్ 100 విభాగంలో పని చేస్తున్న ఇద్దరు హోంగార్డులు బాలకృష్ణ, మస్తాన్, మహేంద్ర సివిల్ కానిస్టేబుల్స్‌కు ఎంపికయ్యారు. కర్నూలు జిల్లాలో కోసిగికి చెందిన దుర్నిగేని శ్రీరాములు 159 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచాడు. అదేవిధంగా రవికుమార్ 151 మార్కులు, గోవిందు 145, లిఖిత 141 మార్కులు, నాయక్ 137 మార్కులు, విజయ్ 140 మార్కులు సాధించారు.

గోనెగండ్ల నుంచి 16 మంది ఎంపిక

● ఒకే ఇంట్లో అన్నదమ్ములకు ఉద్యోగం



కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అన్నదమ్ములు

గోనెగండ్ల, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం శుక్రవారం ఉదయం పోలీస్‌కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితాను విడుదల చేసింది. అందులో గోనెగండ్ల మండలంలోని గోనెగండ్ల, ఐరన్ బండ గ్రామాలకు చెందిన 16 మంది యువకులు ఏపీఎస్‌పీ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అందులో గోనెగండ్లలో అచ్చుకట్ల వీధిలోని రిటైర్డ్ ఎస్‌ఐ షరీఫ్‌సాహెబ్ కుమారులు హుసేన్‌వలి, హసన్‌వలి ఇద్దరు ఏపీఎస్పీ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. తన తండ్రి షరీఫ్ ఎస్‌ఐ చేసిన సేవలను వారు గుర్తు చేసుకొని వారి స్పూర్తితో పనిచేస్తామన్నారు. అలాగే గోనెగండ్లకు చెందిన దరగల రఫీ, దరగల చాంద్, ఇమ్రాన్‌బాషా, అచ్చుకట్ల ఉసేన్, మన్సూర్, జావీద్, సాధిక్, ఫారుక్, యూనుష్, నరసింహులు, మారేశ్, ఐరన్‌బండ గ్రామానికి చెందిన షేక్‌మాబువలి, సిద్దపోగు ఏసేపు, శివ ఎంపికయ్యారు. గోనెగండ్లలో 13 మందికి ఐరన్‌బండలో ముగ్గురికి ఏపీఎస్పీకి ఎంపిక కావడంపై ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పోలీస్ స్టేషన్ ఎదుట కొత్తిమీర విక్రయించే మహిళ కుమారుడు పోలీస్ అయ్యాడు..



పత్తికొండ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): కుటుంబ పోషణకోసం పత్తికొండ పోలీస్ స్టేషన్ ఎదుట కొత్తిమీర విక్రయించే మహిళ లక్ష్మీదేవి, కౌలుట్లయ్య కుమారుడు పోలీస్ కొలువు సాధించాడు. శుక్రవారం విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో వారి కుమారుడు శివ చిత్తూరు బెటాలియన్ ఏపీఎస్పీ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. పత్తికొండ మండలం హోసూరు గ్రామానికి చెందిన కౌలుట్లయ్య, లక్ష్మీదేవి దంపతులు పత్తికొండ పోలీస్‌స్టేషన్ పక్కన కొత్తిమీర వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. నిత్యం పోలీసులను చూస్తూ ఉండే లక్ష్మీదేవికి తన కుమారుడిని కూడా అలా ఖాకీ దుస్తుల్లో చూడాలని అనుకునేది. ఎట్టకేలకు తల్లి కలను నెరవేర్చాడు శివ.

కోసిగి యువకుల సత్తా

● మండలం నుంచి 16 మంది ఎంపిక

● జిల్లా టాపర్‌గా దుర్నిగేని శ్రీరాములు



శ్రీరాములు



బుడ్డేగారి శైలజ

కోసిగి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): శుక్రవారం విడుదలైన పోలీస్ కానిస్టేబుళ్ల ఫలితాల్లో కోసిగి మండలం నుంచి 16 మంది కానిస్టేబుళ్లుగా ఎంపికై సత్తాచాటారు. కోసిగిలోని 6వ వార్డు చెందిన దుర్నిగేని శ్రీరాములు 159 మార్కులు సాధించి జిల్లా మొదటి ర్యాంకులో సివిల్ పోలీస్‌గా ఎంపికయ్యాడు. అదే వార్డుకు చెందిన నిరుపేద దినసరి కూలీ నాడిగేని కోసిగయ్య, ఈరమ్మ దంపతుల కుమారుడు నాడిగేని బోయ హనుమంతరెడ్డి 139 మార్కులతో ఎంపికయ్యాడు. దేవరబెట్ట గ్రామానికి చెందిన దేవరబెట్ట తిమ్మగురు సివిల్ పోలీసుగా, దుద్ది గ్రామానికి చెందిన కురువ శేఖర్ సివిల్ పోలీసుగా, కోసిగి చెందిన రవిశంకర్ సివిల్ పోలీసులుగా ఎంపికయ్యారు. జంపాపురానికి చెందిన బుడ్డేగారి బసప్ప, శారదమ్మ దంపతులకు నలుగురు కుమార్తెలు. వీరిలో రెండో కుమార్తె శైలజ సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికైంది. అలాగే ఏపీఎస్పీకి కోసిగి చెందిన చిన్న తాయన్న, బవనాసి సత్యరాజ్, చింతలగేని రాజశేఖర్, సజ్జలగుడ్డం గ్రామానికి చెందిన మహాలింగ, వందగల్లు గ్రామానికి చెందిన ఆరగోళ్ల రాజశేఖర్, జంపాపురం గ్రామానికి చెందిన ఉస్మాన్ గని, ఎస్.ఉమాశంకర్, ఆర్లబండ గ్రామానికి చెందిన దాసరి బసవరాజు అర్హత సాధించారు.



హనుమంత రెడ్డి

కూల్‌డ్రింక్స్ అమ్ముతూ కానిస్టేబుల్..



హొళగుంద, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మండలానికి చెందిన రహంతుల్లా తండ్రితో పాటు కూల్‌డ్రింక్స్ అమ్ముకుంటూ కష్టపడి చదివి కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించాడు. తండ్రి సోడావలితో కలసి ఉదయం షాపులో పనిచేస్తూ తెల్లవారుజామున, రాత్రివేళల్లో కష్టపడి చదివినట్లు రహంతుల్లా తెలిపాడు.

ఒకే ఇంట్లో అన్నదమ్ములు



ఎమ్మిగనూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు మండలంలోని ఎర్రకోట గ్రామంలో ఆరుగురు ఎంపిక కాగా ఒకే ఇంట్లో ఇద్దరు అన్నదమ్ములు ఎంపికయ్యారు. పూల వ్యాపారం చేసుకునే ప్రభు, వరలక్ష్మి దంపతుల కుమారులు నాగేష్, శివశంకర్‌లు కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు.

ఆటో డ్రైవర్ కుమార్తె కానిస్టేబుల్



ఎమ్మిగనూరు మండలంలోని గుడికల్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నల్లన్న కుమార్తె రేణుక మహిళా కానిస్టేబుల్‌గా ఎంపికైంది. దీంతో ఆ నిరుపేద కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.



శివ

●ఎమ్మిగనూరు పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ టీ స్టాల్ నడుపుతూ జీవనం సాగిస్తున్న లింగం కుమారుడు శివ తండ్రికి టీస్టాల్ నడపటంలో చేదోడు వాదోడుగా పోలీసు సెలక్షన్స్‌లో సత్తాచాటాడు. కానిస్టేబుల్‌గా ఎంపికై తల్లిదండ్రుల కలను సాకారం చేశారు.

బాలుడి ఆచూకీ లభ్యం

● స్నేహితుడి సాయంతో కొడుకును దాచిపెట్టిన తల్లి

● 24 గంటల్లోనే అదృశ్యం కేసు ఛేదించిన పోలీసులు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

కర్నూలు క్రైం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో లక్ష్మీపురం గ్రామంలో అదృశ్యమైన మోక్షిత్ ఆచూకీ ఎట్టకేలకు లభ్యమైంది. తల్లే తన స్నేహితుడి సాయంతో కొడుకును దాచిపెట్టి హైడ్రామాకు తెరతీసింది. తన చెల్లెలిపైనే నేరారోపణ చేసి పోలీసులను సైతం బోల్తా కొట్టింది. 24 గంటల్లోనే పోలీసులు కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు. శుక్రవారం రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు, ఉలిందకొండ ఎస్‌ఐ ధనుంజయ, నాగులాపురం ఎస్‌ఐ శరత్‌కుమార్‌రెడ్డితో కలిసి డీఎస్పీ శుక్రవారం రాత్రి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గురువారం మధ్యాహ్నం తన కొడుకు మోక్షిత్ ఇంటి నుంచి స్కూలు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని తండ్రి సురేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మరో వైపు తల్లి కూడా బంధువులతో వచ్చి పోలీస్‌స్టేషన్ ఎదుట పెద్దఎత్తున ఆందోళన చేసింది. పోలీసులు చర్యలు తీసుకోవాలని తమ కొడుకును రక్షించాలని శ్లోకాలు పెట్టింది. దీంతో ఆశ్చర్యానికి గురైన పోలీసులు తమదైన శైలిలో విచారిస్తే తల్లినే అసలు సూత్రధారి అని తేలింది.

స్నేహితుడితో కలిసి డ్రామా

సురేష్, తన బార్య విజయలక్ష్మితో కలిసి స్కందలో నివాసం ఉంటున్నారు. విజయలక్ష్మి స్నేహితుడు వెల్దుర్తి మండలం మల్లెపల్లె చెందిన మనోహర్‌నాయుడు అనేవ్యక్తి వీరి ఇంట్లోనే నివాసం ఉంటున్నాడు. విజయలక్ష్మి తన స్నేహితుడు మనోహర్ నాయుడుతో కలిసి ఈ డ్రామా నడిపినట్లు పోలీసులు గుర్తించారు. విజయలక్ష్మికి తన సొంత చెల్లెలి మధ్య కుటుంబ, ఆర్థిక సమస్యలు కారణంగా ఎలాగైనా వారిని భయపెట్టి డబ్బులు రాబట్టాలని పథకం పన్నింది. ఈవిషయాన్ని మనోహర్ నాయుడుకు తెలిపింది. అతడు గురువారం మధ్యాహ్నం ఇంటి నుంచి స్కూల్‌కు వెళ్తున్న మోక్షిత్ వద్దకు వెళ్లి మాయమాటలు చెప్పి తనతో పాటు తీసుకెళ్లాడు. కంబలపాడు గ్రామంలో తనకు తెలిసిన వారి ఇంట్లో ఆ బాలుడిని ఉంచి మళ్లీ వస్తానని చెప్పి వచ్చేశాడు. ఆ తర్వాత విజయలక్ష్మితో కలిసి డ్రామా మొదలుపెట్టారు. ఏమీ తెలియని బాలుడి తండ్రి సురేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విజయలక్ష్మి కూడా తన సొంత చెల్లెలిపైనే ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించింది. తీరా డ్రామా బయటపడటంతో మనోహర్ నాయుడును అదుపులోకి తీసుకుని బాలుడిని సురక్షితంగా తండ్రి సురేష్ వద్దకు చేర్చారు. మనోహర్‌నాయుడును అరెస్టు చేసి రిమాండ్‌కు పంపుతున్నామని, తల్లి పాత్రపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ వెల్లడించారు.

వడ్డీ వ్యాపారిపై కొరడా

● సెర్చ్ వారెంట్‌తో ఇంటిపై పోలీసుల దాడులు

● రికార్డులు స్వాధీనం

● బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు



సురేష్ శివలాల్ ఇంట్లో రికార్డులను పరిశీలిస్తున్న త్రీటౌన్ సీఐ రామలింగమయ్య

ఆదోని, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): వడ్డీ వ్యాపారిపై పోలీసులు కొరడా ఝుళిపించారు. సెర్చ్ వారెంట్‌తో త్రీటౌన్ సీఐ రామలింగమయ్య తన సిబ్బందితో కలిసి వ్యాపారి ఇంటిపై దాడులు నిర్వహించారు. రెవెన్యూ అధికారుల సమక్షంలో వడ్డీ వ్యాపారానికి సంబంధించిన రికార్డులన్నీ స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రామలింగయ్య తెలిపారు. వివరాలు.. ఆదోని పట్టణంలోని సాయిబాబానగర్‌కు చెందిన బసవరాజు అనే రైతు అత్యవసర పరిస్థితుల కారణంగా తనకున్న మూడెకరాల పొలాన్ని వైఎంకే నగర్ కాలనీకి చెందిన సురేష్ శివలాల్ దగ్గర మార్టిగేజ్ చేసి 2019లో రూ.1.80 కోట్ల నగదును తీసుకున్నాడు. ఆరు నెలల క్రితం వడ్డీ వ్యాపారి సురేష్ శివలాల్ మృతిచెందారు. పొలం పెట్టి తీసుకున్న మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు బసవరాజు శివలాల్ కుమారుడు యోగేష్ దగ్గరికి రైతు వెళ్లాడు. తాకట్టు పెట్టలేదని, అంతా రిజిస్ట్రేషన్ ఉందని యోగేష్ వివరించాడు. తాను తన పొలాన్ని అవసరాల నిమిత్తం తాకట్టు పెట్టానే తప్ప రిజిస్ట్రేషన్ చేయలేదని బసవరాజు ప్రాధేయపడ్డాడు. బాధితుడు బసవరాజు తమకు ఇవ్వాల్సిన మొత్తాన్ని ఇస్తే తిరిగి రిజిస్ట్రేషన్ చేయించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పోలీసుల ఎదుట యోగేష్ ఒప్పుకున్నారు. వడ్డీ వ్యాపారానికి సంబంధించిన రికార్డులను తీసుకుని ఉన్నతాధికారులకు నివేదిస్తామని సీఐ రామలింగమయ్య తెలిపారు.

బసవరాజు ఫిర్యాదుతో...

రైతు బసవరాజు పొలాన్ని సురేష్‌శివలాల్ మార్టిగేజ్ కాకుండా తమ కుటుంబ సభ్యులపై సేల్‌డీడ్ చేయించుకున్నారు. తాకట్టు కింద మార్టిగేజ్ చేశానే తప్ప సేల్‌డీడ్ చేసుకున్నాడని, తనకు ఈ విషయం తెలియదని బసవరాజు 2025 జూన్ 3వ తేదీన త్రీటౌన్ పోలీసులను ఆశ్రయించాడు. బసవరాజు ఫిర్యాదు మేరకు సురేష్ శివలాల్ కుమారుడు యోగేష్‌తో పాటు వారి కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సెర్చ్ వారెంట్‌తో శుక్రవారం వైఎంకే నగర్ కాలనీలో నివాసముంటున్న యోగేష్ ఇంటికి వెళ్లి ఎలాంటి అనుమతులు లేకుండా ఫైనాన్స్ ఎలా ఇస్తున్నారంటూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి దగ్గర ఉన్న వడ్డీ వ్యాపారానికి సంబంధించిన రికార్డులన్నీ స్వాధీనం చేసుకున్నారు. తమకు ఏమీ తెలియదని తన తండ్రి సురేష్ శివలాల్ మాపై రిజిస్ట్రేషన్ చేయించాడని, అంతవరకు తనకు తెలుసు అన్నారు. ఎవరినీ వేధింపులకు గురిచేయలేదని, అలాంటి కుటుంబం కూడా కాదని పోలీసులకు వివరించారు.

అటవీ అధికారులకు నెమలి అప్పగింత



నెమలిని అటవీ అధికారులకు అప్పగిస్తున్న ఎస్‌ఐ నాగార్జున్‌రెడ్డి

గడివేముల, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): అటవీశాఖ అధికారులకు గడివేముల ఎస్‌ఐ నాగార్జున్‌రెడ్డి శుక్రవారం నెమలిని అప్పగించారు. ఎర్రమల కొండల్లో నుంచి మండలంలోని గడిగరేవుల గ్రామంలోకి వచ్చి నెమలి సంచరిస్తుండటంతో స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఎస్‌ఐ నాగార్జున్‌రెడ్డి నెమలిని ఫారెస్టు బీట్ ఆఫీసర్ కలామ్‌కు అప్పగించారు. ఆయన వైద్య పరీక్షలు నిర్వహించి గని రేంజి ఫారెస్టులో వదిలిపెట్టారు.

బుక్ కీపర్ పోస్టు కోసం బాహాబాహీ

● కూటమి నాయకులపై కేసు నమోదు



వివరాలను సేకరిస్తున్న పోలీసులు

ఆదోని రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : బుక్‌కీపర్ పోస్టు కోసం కూటమి నాయకులు బాహాబాహీకి దిగినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు.. ఆదోని మండలం సంతేకుడ్లూరు బుక్ కీపర్‌గా వైసీపీ నాయకుడి భార్య గాయత్రీ కొనసాగుతోంది. ఈ మధ్యకాలంలో ఆమె కుటుంబం బీజేపీలో చేరింది. కూటమి నాయకులు సువార్తమ్మను బుక్ కీపర్‌గా నియమించారు. దీంతో సువార్తమ్మ, గాయత్రి కుటుంబ మధ్య వైర్యం ప్రారంభమైంది. శుక్రవారం ఉదయం కొత్తగా నియమితులైన సువార్తమ్మ వారి బంధువులు గాయత్రి ఇంటికెళ్లి ఘర్షణకు దిగారు. దీంతో ఇరు కుటుంబ సభ్యులు బుక్ కీపర్ మా వాళ్లంటే మావాళ్లే అని వాదనకు దిగి చివరకు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. స్థానికులు సమాచారం మేరకు ఇస్వీ పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. ఇరువురి ఫిర్యాదు మేరకు 10మందిపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ రామయ్య తెలిపారు.

ఇంట్లో చోరీ

● జత కమ్మలు, టీవీ, రూ.10 వేలు అపహరణ

నంద్యాల టౌన్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): నంద్యాల పట్టణ శివారుల్లోని వృద్ధురాలు సాలాది ప్రేమక్క ఇంట్లో గురువారం రాత్రి దొంగతనం జరిగినట్లు తాలుకా పోలీసులు తెలిపారు. వివరాలివీ.., ప్రేమక్క ఫించన్ కోసం ఇల్లూరి కొత్తపేటకు వెళ్లారు. అయితే ఇంట్లోని జత కమ్మలు, టీవీ, రూ.10 వేలు నగదు దొంగతనం చేసినట్లు ఆమె ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఈశ్వరయ్య తెలిపారు.

అటకెక్కిన అభివృద్ధి

- నగరంలో నత్తనడకన పనులు
- అధికారుల మధ్య లోపించిన సమన్వయం
- నేడు నగర పాలక సర్వసభ్య సమావేశం

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): నగర పాలక పరిధిలో అభివృద్ధి పనులు అటకెక్కాయి. అధికారుల మధ్య సమన్వయం లోపంతో పనులు ముందుకు సాగడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు, కాంట్రాక్టర్లు రెండు వర్గాలుగా విడిపోయారని పలువురు గుసగుసలాడుతున్నారు. కొద్దిరోజుల క్రితం కొంతమంది కాంట్రాక్టర్లు కలిసి సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. తమకు బిల్లులు చెల్లించడం లేదంటూ పలుమార్లు కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. మరోవైపు టెండర్లు దక్కించుకున్న కొందరు కాంట్రాక్టర్లు పనులు చేయడం లేదని ఆయా కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యలో ప్రారంభించి వదిలేయడంతో పలు అభివృద్ధి పనులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ నెలలో కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.విశ్వనాథ్ కార్యాలయంలో ప్రక్షాళన మొదలు పెట్టారు. ఈమేరకు ఇటీవల రెవెన్యూ విభాగంలో ఎనిమిది మందికి మెమోలు, ఇంజనీరింగ్ విభాగంలో విధుల కేటాయింపు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ల అంతర్గత బదిలీలు చేపట్టారు. యథేచ్ఛగా అక్రమ భవనాలు వెలుస్తున్నాయి. పట్టణ ప్రణాళికవిభాగం అధికారులు చూసీచూ డనట్లు వ్యవహరిస్తుండంతో టీడీఆర్ జారీలో రూ.కోట్లలో అక్రమాలు జరుగుతున్నాయి. కిందిస్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు అవినీతి ఆరోపణలున్నాయి.


బుధవారపేట శ్మశానంలో పెరిగిన పిచ్చి మొక్కలు

ఎంప్లాయీస్ కాలనీలోని..

నగరపాలక సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మధ్యాహ్నం 3గంటలకు సర్వసభ్య సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం 2న అన్నదాత సుఖీభవ కార్యక్రమం ఉండటంతో కోడుమూరు, పాణ్యం ఎమ్మెల్యేలు గ్రామీణ ప్రాంతాల్లో పాల్గొనడంతో సమావేశాన్ని మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. సమావేశంలో 19 అంశాల అజెండాపై చర్చించి నిర్ణయం తీసుకుంటారని కమిషనర్ తెలిపారు.

స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి


విద్యుత్ భవన్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

కల్లూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, ట్రూఅప్ చార్జీలను తగ్గించాలని పట్టణపౌర సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం అపార్ట్‌మెంట్స్ కాలనీ అసో సియేషన్ల ప్రతినిధులతో పట్టణపౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కర్నూలు విద్యుత్‌శాఖ కార్యాలయం ముందు ధర్నా చేశారు. పట్టణపౌర సంక్షేమసంఘం నాయకుడు ఇరిగినేని పుల్లారెడ్డి మాట్లాడుతూ విద్యుత్‌శాఖ ఏర్పాటు చేసిన మీటర్ల స్థానంలో ఆదానీ స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏముందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనంతరం టెక్నికల్ డీఈ ఓబులేసుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ కృష్ణారెడ్డి, విశ్రాంత మార్కెటింగ్ పర్సనల్ డైరెక్టర్ వరప్రసాద్, ఫుడ్‌బ్యాంక్ అధ్యక్షుడు చంద్రశేఖర్, నాగరాజు పాల్గొన్నారు.

కర్నూలు న్యూసిటీ: స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరుతూ సీపీఎం అధ్వర్యంలో కార్మికులతో సంతకాల సేకరణ చేపట్టారు. కొత్తబస్టాండు వద్ద వేర్‌హౌస్ హమాలీ కార్మికులతో, పాతబస్తీ మండిబజారులో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఈనెల 5న విద్యుత్ సబ్ స్టేషన్ల ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నగర అధ్యక్షుడు ఆర్.నరసింహులు, హమాలీ యూనియన్ అధ్యక్షుడు విష్ణుమూర్తి, మల్లికార్జున, నాగస్వాములు పాల్గొన్నారు.

అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలి

ఓర్వకల్లు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కేతవరం, నన్నూరు గ్రామాల్లో క్యూబా సంఘీభావ నిధికి డబ్బులు వసూలు చేశారు. రామకృష్ణ మాట్లాడుతూ ఇతర దేశాలను క్యూబా ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేసేందుకు అనేక సంవత్సరాలుగా ప్రయత్నిస్తుందని, అమెరికా అనేక ఆంక్షలు క్యూబాపై కొనసాగిస్తూనే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యూబా అమెరికా సామ్రాజ్యవాదానికి తలొగ్గకుండా ఇందుకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగన్న, రైతు సంఘం నాయకుడు వెంకటేశ్వర్లు సీఐటీయూ మండల అధ్యక్షుడు షాజహాన్, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి రమేష్, నాయకులు రంగస్వామి, బుగ్గరాముడు, వెంకటస్వామి, నాగమ్మ, సుబ్బరాయుడు, భాస్కర్ పాల్గొన్నారు.

రచయిత మారుతికి పురస్కారం

కర్నూలు కల్చరల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): కర్నూలుకు చెందిన నవలా రచయిత మారుతి పురోహితం రాసిన 'ప్రణయ హంపి' నవల తిరుపతి జిల్లా పుత్తూరులోని శివేగారి దేవమ్మ నవలా పురస్కారానికి ఎంపికైంది. శుక్రవారం నవల ఎంపిక వివరాలు నిర్వాహకులు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. 2024 సంవత్సరానికి నిర్వహించిన నవలల పోటీల్లో ప్రణయ హంపి ఎంపిక కా గా, ఈ పురస్కారం కింద రూ.10వేలు నగదు అందజేయనున్నారు. కర్నూలు డైట్ కళాశాల్లో అధ్యాపకుడిగా పనిచేస్తున్న మారుతి గతంలోనూ వివిధ పురస్కారాలు అందుకున్నారు.

సమాచార హక్కు చట్టం వజ్రాయుధం : జేడీ

కర్నూలు అగ్రికల్చర్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధమని వ్యవసాయ శాఖ జేడీ వరలక్ష్మి తెలిపారు. శుక్రవారం మద్దూరునగర్‌లోని ప్రకృతి వ్యవ సాయ కార్యాలయ ప్రాంగణంలో సమాచార హక్కు చట్టంతో పాటు ప్రకృతి వ్యవసాయాన్ని రైతులకు ఏ విదంగా దగ్గర చేయా లనే అంశాలపై సమావేశాన్ని నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో 32 పంటలకు సంబంధించి కొత్త ప్రయోగాల్లో 32 కిట్లను ఆదర్శ రైతులకు అందించారు. జిల్లా ప్రకృతి వ్యవసాయాధికారి మాధురి, ప్రాజెక్టు కన్సల్టెంట్లు లక్ష్మయ్య, రాజేష్, సందీప్‌కుమార్ పాల్గొన్నారు.

హరికిషన్ సింగ్ సుర్జీత్ వర్ధంతి

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): నగరంలోని గడియా రం ఆసుపత్రి సమీపంలోని సుర్జీత్ సింగ్ భవన్‌లో హరికిషన్ సింగ్ సుర్జీత్ 17వ వర్ధంతి సభను నిర్వహించారు. శుక్రవారం సీపీఎం నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్, కార్యదర్శివర్గసభ్యులు ఎస్ఎండీ షరీఫ్, అబ్దుల్‌దేశాయ్‌లు ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. రాజశేఖర్ మాట్లాడుతూ హరికిషన్ సింగ్ సుర్జీత్ 12 సంవత్సరాల వయసులోనే బ్రిటీష్ వారికి వ్యతి రేకంగా పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గసభ్యులు ఎం.రామాంజనేయులు, మద్దిలేటి, రాంబాబు, శ్రీనివా సులు, షేక్షావలి పాల్గొన్నారు.

విధుల్లో చేరిన ఐసీడీఎస్ పీడీ

కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి (ఐసీడీఎస్) జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌గా పి.విజయ శుక్రవారం కార్యాలయంలో విధుల్లో చేరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణే ఐసీడీఎస్ ధ్యేయమన్నారు.

తల్లి పాలలో పోషకాలు పుష్కలం

తల్లి పాలలో పిల్లలకు పోషకాలు పుష్కలంగా లభిస్తాయనీ ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.విజయ అన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా కలెక్టరేట్‌లోని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తల్లి పాల వారోత్సవాలను పీడీ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పలు మండలాల సీడీపీవోలు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి

ఏపీయూడబ్ల్యూజే నాయకుల డిమాండ్


మాట్లాడుతున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు

కర్నూలు కల్చరల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు, అక్రిడిటేషన్లు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోరంట్ల కొండప్ప, జిల్లా గౌరవాధ్యక్షుడు ఎన్‌వీ సుబ్బయ్య, జిల్లా సలహాదారు వైవీ కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.ఎన్.రాజు, కె. శ్రీనివాసగౌడ్, ఐజేయూ జాతీయ సమితి సభ్యుడు కె. నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందని ద్రాక్షగా మారాయన్నారు. గతంలోని ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని జీవోలు విడుదల చేయడం, తీరా ఎన్నికల కోడ్ రావడంతో ఇళ్ల స్థలాల అంశం మరుగున పడుతూ వస్తోందని అన్నారు. ఈసారి అలాకాకుండా కూటమి ప్రభుత్వం మానిఫెస్టోలో పేర్కొన్న విధంగా జర్నలిస్టులకు ఎన్నికల సమయంలో కాకుండా తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వడంతోపాటూ ఇంటి నిర్మాణానికి సహ కరించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ విధానాలతో ఎంతో మంది అర్హులైన జర్నలిస్టులు అక్రిడిటేన్ల సౌకర్యం కోల్పోయారని, ఈ ప్రభుత్వం రాకతో అందరికీ కొత్త అక్రిడిటేషన్లు వస్తాయని ఆశించా రన్నారు. అయితే ఏడాది పూర్తయినా కొత్త అక్రిడిటేషన్లు ఇవ్వకుండా పొడిగిస్తూ వస్తోందని అన్నారు. అలాగే జర్నలిస్టులకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్సు పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆగస్టు 5న జర్నలిస్టుల డిమాండ్స్ డే నిర్వహించాలని రాష్ట్ర కమిటీ ఆదేశించిందని తెలిపారు. కర్నూలు జర్నలిస్టులు అన్ని కేంద్రాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సమితి సభ్యుడు మధుసూదన్‌గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, కోశాధికారి అంజి, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శులు శివరాజ్‌కుమార్, అవినాష్, వెంకటేశ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మధు పాల్గొన్నారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ల అంతర్గత బదిలీలు

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): నగర పాలక పరిదిలో పని చేస్తున్న 22 మంది శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు అంతర్గత బదిలీలు చేస్తూ కమిషనర్ పి.విశ్వనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. కొందరు శాని టరీ ఇన్‌స్పెక్టర్లపై అవినీతి ఆరోపణలు ఉండటంతో డివిజన్లను మారుస్తూ కమిషనర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటు మరికొందరు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు ఇటీవల కమిషనర్ వారిని విధులకు దూరంగా ఉంచారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్సు వసూళ్లలో వెనుకబడిన వారిని ఇతర డివిజన్‌కు బదిలీ చేశారు. 9వ డివిజన్ నుంచి అనిల్‌కుమార్‌కు 1వ డివిజన్, 3వ డివిజన్ ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున 2వ డివిజన్, 3కు బి.కార్తిక్, 5వ డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ముర్తుజావలిని 4వ డివిజన్, 16వ డివిజన్ ఆర్.రాజును 5వ డివిజన్, 6వ డివిజన్‌కు బి.నాగేశ్వరరావు, 8వ డివిజన్ మునిస్వామి 7వ డివిజన్‌కు, 6వ డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబును 8 డివిజన్, 1వ డివిజన్ ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ లోకేష్‌ను 9వ డివిజన్, 10వ డివిజన్‌కు డి.మహ్మద్ హుస్సేన్, 2వ డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.శివశంకర్‌ను 11వ డివిజన్, 12, 13వ డివిజన్లకు శ్రీనివాసులు, ఎం.శ్రీనివాసరావు కొనసాగింపు, డంప్ యార్డులో ఉన్న వై.ఎర్రన్నను 14వ డివిజన్‌కు, 108వ సచివాలయంలో పని చేస్తున్న శానిటరీ సెక్రటరీ కే.దామోదర్‌ను 15వ డివిజన్‌కు, 11వ డివిజన్ ఎస్.రవిని 16వ డివిజన్, 7వ డివిజన్ ఎస్.యు వరాజును గార్గేయపురం డంప్‌యార్డుకు, 4వ డివిజన్ ఎస్.జిలాని రాత్రి శానిటేషన్‌కు, 9వ డివిజన్ మేస్త్రీ పి.సురేష్‌ను రాత్రి శానిటేషన్, 8వ డివిజన్ మేస్త్రీ అజయ్‌కుమార్‌ను 7వ డివిజన్‌కు, 17వ డివిజన్ మేస్త్రీ అరుణ్ కుమార్‌ను జొహరాపురం కంపోస్టుకు, 17వ డివిజన్‌కు ఎంవీ రాఘవేం ద్రలను నియమించారు. ఈ క్రమంలో త్వరలో నగరంలో రాత్రి సమయంలో కూడా పారిశుధ్య పనులు జరగనున్నాయి. దీని కోసమే కొందరు మేస్త్రీలను రాత్రి విధులను కేటాయించారు.

స్వచ్ఛ నగరాన్ని సాధిద్దాం: కమిషనర్

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ప్రజల సహకారంతో స్వచ్ఛ నగరాన్ని సాధిస్తామని కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం ఆయన యుకాన్ ప్లాజా వద్ద తొలి నిర్మాణపు వ్యర్థాల సేకరణను ప్రారంభించారు. రాజ్‌విహార్ సమీపంలోని హంద్రీ ఒడ్డును ఎల్లమ్మ గుడి నుంచి బుధవార పేట బ్రిడ్జి వరకు నిర్మా ణం ఉన్న బండ్ రహదారిని నగర పాలక, జలవనరుల అధికారులతో కలిసి పరిశీలించారు. సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇన్‌చార్జి ఎస్ఈ శేషసాయి, డీఈఈ కృష్ణ లత పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీ సభ్యులకు నియామక పత్రాలు

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): నగర పాలక స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులకు కమిషనర్ పి.విశ్వ నాథ్ నియామకపత్రాలను అందజేశారు. శుక్రవారం నగర పాలక కార్యాలయంలో బీవై.రామయ్య, కమిషనర్ చేతులమీదుగా సభ్యులు డిక్లరేషన్ ఫారాలను అందుకున్నారు. ఎన్నికైన సభ్యులు ఎస్.టీ.షేక్ అహ్మద్(50వ వార్డు), ఇప్పల నారాయణరెడ్డి(28వ వార్డు), కురువ మునెమ్మ(43వ వార్డు), ఎరుకల వెంకటేశ్వర్లు(34వ వార్డు), చెన్న బో యిన సాంబశివరావు(39వ వార్డు) ఉన్నారు. అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు పాల్గొన్నారు.

నగర పాలక ఇంజనీరింగ్ విభాగంలో ప్రక్షాళన

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): నగర పాలక ఇంజనీరింగ్ విభాగంలో కమిషనర్ ప్రక్షాళన చేపట్టారు. డీఈఈలు, ఏఈఈలకు వార్డులు, విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల డీఈఈగా ఉన్న మనోహర్‌రెడ్డికి ఈఈగా పదోన్నతి వచ్చి ఇక్కడే విధుల్లో చేరారు. ఆయన స్థానం ఖాళీ ఏర్పడటంతో మిగిలిన డీఈఈలకు ఆయన డీఈఈగా చేస్తున్న వార్డులను కేటాయించారు. ఆదోని నుంచి నగర పాలకకు బదిలీపై వచ్చిన జనార్ధన్‌కు విధులు కేటాయించారు. అయితే ఏఈ వైష్ణవిని అభివృద్ధి పనులతో పాటు మూడు నియోజకవర్గాలకు సంబంధించి విద్యుత్ శాఖతో పాటు వాహనాల మెయింటెనెన్స్, స్వచ్ఛభారత్ మిషన్, జొహరాపురం డంప్ యార్డు, గార్గేయపురం కంపోస్టు విధులు కేటాయించడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హఫీజ్‌ఖాన్

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాజీ ఎమ్మెల్యే, పార్టీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు ఎం.ఏ.హఫీజ్‌ఖాన్‌ను నియమిస్తూ అదిష్ఠానం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు హఫీజ్‌ఖాన్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినట్లు పేర్కొన్నారు.

రెండో రోజూ కార్మికుల దీక్ష

కోడుమూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): వేతనాలు పెంచాలని కోరుతూ కోడుమూరు మేజర్ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరాయి. సీఐటీయూ మండల నాయకులు వీరన్న, గఫూర్‌మియా ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన దీక్షలకు సీపీఐ నాయకులు సంఘీభావం తెలిపారు. సీపీఐ పట్టణ అధ్యక్షుడు శేషఫణి యాదవ్ మాట్లాడారు. మద్దిలేటి, మహేష్, లక్ష్మీదేవి, మధుబాబు, వెంకటేష్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలి

కర్నూలు కలెక్టరేట్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలని టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప, అంబేడ్కర్ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ మహేష్‌కు ఎస్టీఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు.

యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు

కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): కర్నూలు మెడికల్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. చిట్టినరసమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిటీ చైర్ పర్సన్‌గా ప్రిన్సిపాల్, కన్వీనర్‌గా వైస్ ప్రిన్సిపాల్ డా.సాయిసుధీర్, సభ్యులుగా వైస్ ప్రిన్సిపాల్ డా.సింధియా శుభప్రద, జనరల్ మెడిసిన్ హెచ్‌వోడీ డా.శ్రీరాములు, పెథాలజి హెచ్‌వోడీ డా.బాలేశ్వరి, అనాటమి ప్రొఫెసర్ డా.వాణిశ్రీ, జనరల్ సర్జరీ ప్రొఫెసర్ డా.రామకృష్ణ నాయక్, అప్తామా లజి అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.సలీంబాసాలు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక మహాలక్ష్మీ యాగం

కర్నూలు కల్చరల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): నగరంలోని హరిశ్చంద్ర శరీన్‌నగర్‌లోగల సద్గురు త్యాగరాజ సీతారామాలయంలో శుక్రవారం సామూహిక మహాలక్ష్మీ యాగం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. 225 కమల పుష్పాలతో సుధా పండితుడు డాక్టర్ మాళిగి విద్యానిధి ఆచార్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెల్లవారుజామున 5 గంటలకు సీతా రామచంద్ర లక్ష్మణ సహిత ఆంజ నేయ స్వామి వార్ల విగ్రహాలకు మహాభిషేకం, 25 కలశాలతో పూజాది కార్యక్రమాలు చేపట్టారు. యాగకర్తగా ఆలయ ప్రధానార్చకుడు మాళిగి భానుప్రకాశ్ వ్యవహరించారు. వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు సేవ చేయడం అదృష్టం : జేడీ

కర్నూలు అగ్రికల్చర్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): రైతులకు సేవ చేయడం మన అదృష్టమని కర్నూలు వ్యవసాయ శాఖ జేడీ వరలక్ష్మి అన్నారు. శుక్రవారం జేడీ కార్యాలయ సూపరింటెడెంట్ కే.రవిప్ర కాష్ పదవి విరమణ సన్మాన సభ స్థానిక ఉద్యాన శాఖ సమావేశ భవనం లో జేడీఏ వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు వెంగళ్‌రెడ్డి, నగర అధ్యక్షుడు వ్యవసాయ శాఖ ఉద్యోగుల సర్వీసు సంఘం అధ్యక్షుడు ఎంసీ కాశన్న హాజరయ్యారు. రవిప్రకాష్‌ను వ్యవసాయశాఖ అధికారులు, ఉద్యోగులు శాలువాలు కప్పి సన్మానించారు. డీడీఏలు వెంకటేశ్వరరెడ్డి, రాముా నాయక్, ఏడీఏలు, శాలురెడ్డి, ఏపీ టైపిస్టు, స్టెనోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి: ఏపీఎం

సి.బెళగల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పొదుపు మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని వెలుగు ఏపీఎం రమేష్ అన్నారు. శుక్రవారం మండల వెలుగు కార్యాలయంలో బుక్ కీపర్లతో సమావేశం నిర్వహించారు. బుక్‌కీపర్లు, సీసీలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.


19వ వార్డు సోమిశెట్టినగర్, గూడూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న పాణ్యం, కోడుమూరు ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి

జిల్లాలో శుక్రవారం కొత్త పింఛన్లను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త పింఛన్లు తీసుకున్న ప్రతి మహిళ కళ్లలో ఆనందం కనిపిస్తుందన్నారు.


శరీన్‌నగర్‌లో పింఛన్లు పంపిణీ చేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్

చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షం

- ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి


నన్నూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

ఓర్వకల్లు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నన్నూ రు గ్రామంలో సుపరి పాలన 'తొలి అడుగు'లో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిం చారు. కార్యక్రమంలో నన్నూరు సొసైటీ అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి, నాయకులు ఖాజామియా, విజయుడు, షంషుద్దీన్, సర్కార్, జాకీర్ హుశేన్, హసన్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కర్నూలు అర్బన్: నగరంలోని ఐదో వార్డులో టీడీపీ లీగల్ సెల్ నాయకుల ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం జమ్మిచెట్టు ప్రాంతంలోని పలు కాలనీల్లో జిల్లా అధ్యక్షుడు కేఈ జగదీష్ కుమార్, న్యాయవాదులు తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. దాశెట్టి శ్రీనివాసులు, శ్రీనివాస్ భట్, గణేష్ సింగ్, రవి, తిరుపాల్ నాయక్ పాల్గొన్నారు.


టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో...

నాణ్యమైన విద్యే లక్ష్యం: ఎమ్మెల్యే

ఓర్వకల్లు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నన్నూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రాగానే కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను మంత్రి నారా లోకేశ్ అభివృద్ధి చేశారన్నారు. అనంతరం పేదవిద్యార్థులకు ఎమ్మెల్యే నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈవో ఓంకార్ యాదవ్, ఉపాధ్యాయులు టీడీపీ నాయకులు ఖాజామియా, విజయుడు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే

కల్లూరు: ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ఆమె మాధవీనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

కానిస్టేబుల్ ఫలితాల్లో 'ఎస్‌వీఆర్' ప్రతిభ


కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు

కర్నూలు ఎడ్యుకేషన్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): కానిస్టేబుల్ నియామక పరీక్ష ఫలితాల్లో కర్నూలు ఎస్‌వీఆర్ కోచింగ్ సెంటర్ అభ్యర్థులు ప్రతిభ కనబర్చినట్లు ఆ సెంటర్ గౌరవ సలహాదారుడు వెంకట్రామిరెడ్డి శుక్రవారం తెలిపారు. మా సెంటరులో శిక్షణ పొందిన అభ్యర్థులు 140 మంది కానిస్టేబుళ్ల ఉద్యోగాలకు ఎంపికైన ట్లు తెలిపారు. ఎం.వెంకటరమణ (153), రవికుమార్ (151), సునీల్ (149), పవన్ కళ్యాణ్ (147), మహిళా కానిస్టేబుల్స్‌లో ఎం.లిఖిత (141), షాహీనా (116), లక్ష్మి (123) మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన అభ్యర్థులు, అందుకు సహకరించిన తల్లిదండ్రులు, కోచింగ్ ఇచ్చిన ఫ్యాకల్టీని కోచింగ్ సెంటర్ గౌరవ సలహాదారుడు వెంకట్రామిరెడ్డి అభినందించారు.

తల్లి పాలే బిడ్డకు మొదటి వ్యాక్సిన్


గర్భిణికి పౌష్టికాహారం అందిస్తున్న ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్

కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పుట్టిన బిడ్డకు తల్లి పాలే మొదటి వ్యాక్సిన్ అని కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టినరసమ్మ అన్నారు. శుక్రవారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గైనిక్ విభాగంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భిణులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రిన్సిపాల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వాలన్నారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వర్లు తల్లి పాల సంస్కృతిని ప్రోత్సాహించాలన్నారు. గైనిక్ విభాగపు హెచ్‌వోడీ డా.ఎస్.సావిత్రి, హాస్పిటల్ డిప్యూటీ సూపరింటెండెంట్ డా.డి.శ్రీరాములు, సీఎస్ఆర్ఎంవో వెంకటరమణ, గైనిక్ ప్రొఫెసర్ డా.వరలక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఏ.సుధారాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలే తాపాలి: డీఎంహెచ్‌వో

గూడూరు: పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలే తాపాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. శాంతికళ అన్నారు. శుక్రవారం గూడూరుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ పి.శాంతికళ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే-డ్రైడేలో భాగంగా ఆరోగ్య సిబ్బంది వారి పరిధిలోని గ్రామాలను సందర్శించి నీటి నిల్వలు లేకుండా పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఐవో డాక్టర్ నాగప్రసాద్‌బాబు, డీఎంవో నూకరాజు, వైద్యాధికారులు డాక్టర్ షఫియా బేగం, డాక్టర్ ప్రత్యూష, డెమో శ్రీనివాసులు శెట్టి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు ప్రారంభం


పోటీలను ప్రారంభిస్తున్న టీజీ వెంకటేశ్

కర్నూలు స్పోర్ట్స్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): స్థానిక అవుట్‌డోర్ స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు శుక్రవారం ప్రారంభ మయ్యాయి. ఈ పోటీలను రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్, టూటౌన్ సీఐ నాగశేఖర్, డీఎస్‌డీవో భూపతిరావు, ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ రామాంజనేయులు, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ చైర్మన్ హర్షవర్ధన్, అధ్యక్షులు విక్టర్‌లు హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ మీట్ ఇన్‌చా ర్జిలు ఓబన్న, లక్ష్మయ్య, శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.అనంతరం అండర్-14, 16, 18, 20 విభాగాల్లో బాలబాలికలకు ఎంపిక నిర్వహించారు. ఇందులో విజేత లైన అథ్లెట్స్ గుంటూరు జిల్లా బాపట్లలో ఈ నెల 8, 9, 10 తేదీల్లో జరిగేరాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న డీఎస్ఎఫ్ నాయకులు

ఆదోని అగ్రికల్చర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు చిన్న కోరారు. శుక్రవారం ఆర్ట్స్ కళాశాల వద్ద హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ పట్టణంలోని సంక్షేమ హాస్టల్లో సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నీటి సమస్యతో సతమతమవుతున్నారని అన్నారు. సమావేశంలో నాయకులు డానియల్, వినోద్, కిరణ్, రమేష్, అభిరామ్, జగదీష్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడికి తరలిరావాలి



మాట్లాడుతున్న ఎస్టీయూ రాష్ట్ర మాజీ కౌన్సిలర్ లోక్యానాయక్

ఆదోని అగ్రికల్చర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని శనివారం ఫ్యాక్టో తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడికి ఉపాధ్యాయులంతా భారీగా తరలి రావాలని ఎస్టీయూ రాష్ట్ర మాజీ కౌన్సిలర్ లోక్యానాయక్, రాష్ట్ర పురపాలక కన్వీనర్ వీరచంద్ర యాదవ్ కోరారు. శుక్రవారం మునిసిపల్ ఉన్నత పాఠశాల ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఎంఈవో, డిప్యూటీ ఈవో పోస్టులను పురపాలక నగర పాలక సంఘాలకు మంజూరు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలు, పీఆర్సీ కమిటీ, ఐఆర్ ప్రకటనను వెంటనే ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రహల్లాద, రమేష్ నాయుడు, సుధాకర్, శ్రీరాములు పాల్గొన్నారు.

సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తా



మాట్లాడుతున్న సింగిల్ విండో అధ్యక్షుడు ఎడవలి ఆనంద్

మద్దికెర, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మద్దికెర సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని సింగిల్ విండో సొసైటీ చైర్మన్ ఎడవలి ఆనంద్ అన్నారు. శుక్రవారం స్థానిక సొసైటీ చాంబరులో ఆయన మాట్లాడుతూ మద్దికెర సహకార సంఘం పరిధిలో మొత్తం 10 గ్రామాలు వస్తాయన్నారు. సహకార సంఘంలో రైతులకు సకాలంలో రుణాలు అందిస్తామన్నారు. సహకార సంఘంలో తక్కువ వడ్డీకి బంగారుపై రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సమావేశంలో సహకార సంఘం డైరెక్టర్లు చిన్న పెద్దయ్య, సుగ్గలప్ప, సీఈవో నాగరాజు, సహకార సొసైటీ సిబ్బంది ఎర్రిస్వామి, సత్తార్, ఈరన్నగౌడు, తదితరులు ఉన్నారు.

విద్యార్థినులకు నీటి కష్టాలు తీరుస్తాం



బోరు ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న నాయకులు

మద్దికెర, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినుల నీటి కష్టాలు దృష్టిలో ఉంచుకుని వారి సౌకర్యార్థం బోర్లు వేయడం జరుగుతుందని ఎంపీపీ అనిత, మండల విద్యాధికారి రంగస్వామి, ప్రిన్సిపాల్ జ్యోతిరెడ్డి అన్నారు. శుక్రవారం కస్తూర్బా బాలికల పాఠశాల ఆవరణలో మండల నిధులతో బోరును వేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వర్ణలత, ఉప సర్పంచ్ కవిరెడ్డి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఎంపీటీసీలు అంజనేయులు, రామకృష్ణ తదితరులు ఉన్నారు

ఫార్మాసిస్ట్, స్టాఫ్ నర్సులకు మెమో జారీ

హొళగుంద, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): హొళగుంద ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఫార్మాసిస్ట్, స్టాఫ్ నర్సులకు మెమో ఇచ్చారు. రోగులతో చెలగాటం అనే శీర్షిక ఆంధ్రజ్యోతిలో శుక్రవారం ప్రచురితం కావడంతో జిల్లా వైద్య అధికారులు డీఎంఅండ్‌హెచ్‌వో శాంతికళ స్పందించారు. ఆదోని డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో రఘురాం రెడ్డికి విచారణకు ఆదేశించారు. విచారణ చేపట్టిన డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో అసలు సూత్రధారి అయిన డ్యూటీ డాక్టర్ న్యూటన్‌పై చర్యలు తీసుకోకుండా చిన్న ఉద్యోగులు అయిన ఫార్మాసిస్ట్, స్టాఫ్ నర్సులకు మెమో ఇచ్చి చేతులు దులుపేసుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ విషయంపై డిప్యూటీ డీఎంహెచ్‌వోని వివరణ కోరగా కాలం చెల్లిన మందుల విషయంలో డాక్టర్ న్యూటన్ తప్పు లేదని ఫార్మసిస్ట్ స్టాఫ్ నర్సుల తప్పు ఉందని అందుకే వారికి మెమో ఇచ్చామని తెలిపారు.

చెత్త నుంచి సంపద సృష్టి

● జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి



మార్లమాడికిలో చెత్త శుద్ధి కేంద్రాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో నాసరరెడ్డి

హొళగుంద, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : తడి, పొడి చెత్త నుంచి సంపద సృష్టిద్దామని గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మండల అధికారులపై ఉందని జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి శుక్రవారం అన్నారు. మార్లమడికి గ్రామంలో ఐవీఆర్ఎస్‌లో జీరో ప్రోగ్రెస్ ఉన్నందున పంచాయతీ కార్యదర్శి రాజకుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాగే కొనసాగితే ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని గుర్తు చేశారు. ప్రభుత్వం మనకు అప్పజెప్పి పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తే మీతో పాటు జిల్లా అధికారులకు కూడా మంచి పేరు వస్తుందన్నారు అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. స్వచ్ఛంద చెత్త నుండి సంపద పై చెత్త సేకరించడంలో అవగాహన కల్పించడంలో ఆరు గ్రామాలను ఎంపిక చేయగా అందులో గజ్జహళ్లి 50 శాతం హెబ్బటం, 22 శాతం హొళగుంద నలభైనాలుగు శాతం కోగిలతోట 50శాతం సులువాయి 44 శాతం మార్లమాడికి మాత్రం జీరోగా ఉందన్నారు. తల్లికి వందనం, ఈకేవైసీ మైగ్రేట్ చిల్డ్రన్, ఆధార్ అప్డేషన్, బర్త్ అండ్ డెత్, స్టాఫ్ బయోమెట్రిక్ తదితన అంశాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. అంతకు ముందు మార్లమాగికి ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి జడ్పీసీఈవో మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తి పంచాయితీ కార్యదర్శులు రంగస్వామి, రాజశేఖర్, మహ్మద్ షఫీ, నాగరాజు, ఉమామహేశ్వరి, నాగరాజు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కష్టపడారు.. సాధించారు..

కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి సంబంధించిన తుది ఫలితాలు శుక్రవారం విడుదల అయ్యాయి. దీంతో పేదింటి వారు ఫలితాల్లో ప్రతిభ చాటారు. దీంతో ఎంపికైన వారి ఇంట్లో, గ్రామాల్లో సంబరాలు చేసుకున్నారు. ఎంపికైన వారందరూ పేదింటి వారే కావడం విశేషం.

● కానిస్టేబుళ్ల ఫలితాల్లో ప్రతిభ చాటిన యువకులు
● గ్రామాల్లో సంబరాలు చేసుకున్న గ్రామస్తులు



మౌనిక | దామోదర్ | యుగంధర్ | సువర్ణ
శ్రీకాంత్ | శివప్రసాద్ | మహేష్ | వడ్డె రవితేజ
చాకలి వీరన్న | కురువ గురుస్వామి | బెస్త వీరశేఖర్ | ఎరుకల రాజశేఖర్

తుగ్గలి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): శుక్రవారం విడుదలైన కానిస్టేబుళ్ల ఫలితాల్లో మండలంలో చాలా మంది అభ్యర్థులు కానిస్టేబుళ్లకు ఎంపికయ్యారు. మండలంలోని అమీనాబాదు నుంచి మౌనిక, దామోదర్, యుగంధర, రామలింగాయపల్లె నుంచి సువర్ణ, శ్రీకాంత్, రాంపల్లి నుంచి శివప్రసాద్ కానిస్టేబుళ్ల అర్హత పరీక్షల్లో, దేహదారుఢ్య పరీక్షల్లో ప్రతిభ చాటి పోలీసులుగా ఎంపికయ్యారు. దీంతో వారికి పలువురు మండల ప్రజలు అభినందనలు తెలిపి సన్మానం చేశారు. అమీనాబాదు నుంచి ముగ్గురు ఎంపిక కావడంతో ఆ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

సత్తా చాటిన యువత

దేవనకొండ: మండలంలోని యువకులు పోలీసు ఉద్యోగాల్లో సత్తా చాటారు. దేవనకొండ జలాల్ కుమారుడు హిదయతుల్లా అనే యువకుడు సివిల్ కానిస్టేబుల్‌గా, కె వెంకటాపురం ఎండ వంశీ సివిల్ , పి. కోటకొండకు చెందిన బాష ఏపీఎస్‌పి కానిస్టేబుల్, తెర్నేకల్ గ్రామానికి చెందిన పైఇంటి మహేష్, వడ్డె రవితేజ సివిల్ కానిస్టేబుళ్లుగా, చాకలి వీరన్న, కురువ గురుస్వామి, బెస్త వీరశేఖర్, ఎరుకల రాజశేఖర్ ఏపీఎస్‌పీ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. తెర్నేకల్‌లో ఆరుగురు యువకులు పోలీసులు ఉద్యోగాలు సాధించడంతో సర్పంచు ఆరుణ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

ధర్నాను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న రామాంజనేయులు

పత్తికొండటౌన్, ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, పెంచిన కరెంట్ చార్జీలను తగ్గించాలని 5న ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యుత్ కార్యాలయం ముందు చేపట్టే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ, సీపీఎం మండల కార్యదర్శులు కారుమంచి, వెంకటేశ్వర్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి రామాంజినేయులు, రైతుసంఘం నాయకులు సిద్ధయ్యగౌడ్, సిద్ధలింగప్ప పిలుపునిచ్చారు. శుక్రవారం వారు స్థానిక ఈశ్వర్‌రెడ్డి భవన్‌లో ప్రజాసంఘాల ఐక్యవేదిక సమావేశం సీఐటీయూ నాయకులు గోపాల్ అధ్యక్షతన జరిగింది. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్మార్ట్‌మీటర్లను బిగించడం, విద్యుత్ చార్జీలను పెంచడం సరికాదన్నారు. 5న విద్యుత్ కార్యాలయం ముందు చేపట్టే ఆందోళన కార్యక్రమానికి అన్నివర్గాల ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు రవిచంద్ర, రంగన్న, నెట్టికంటయ్య, ఏఐవైఎఫ్ నాయకులు అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ: వ్యవసాయ మోటర్లుకు, గృహాలకు స్మార్ట్‌మీటర్లను అమర్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఎం, సీపీఐ జిల్లా నాయకులు వీరశేకర్, మద్దిలేటిశెట్టి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీపీఐ కార్యాలయంలో వామపక్షపార్టీల సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిలోనే సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15,485 కోట్ల భారం ప్రజలపై వేసిందన్నారు. గత ప్రభుత్వంలో ఆదానితో అక్రమంగా జరిగిన విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చిన సీఎం చంద్రబాబు, ఇప్పుడు ఆదాని వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు చేయడం తగదన్నారు. 5న విద్యుత్ కార్యాలయాల వద్ద ఆందోళనలను చేయనున్నట్లు తెలిపారు. సీపీఐ మండల కార్యదర్శి నర్సారావ్, ఆశోక్, యూసుప్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి



ఐసీడీఎస్ అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

పత్తికొండటౌన్, ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకురాలు కాంతమ్మ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు, సీఐటీయూ నాయకులు పద్మజ డిమాండ్ చేశారు. శుక్రవారం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ అధికారులకు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్ల నిర్వాహకులకు ఇచ్చిన మొబైల్, పోషణ ట్రాకర్, బాలసంజీవని యాప్‌లు సపోర్టు చేయడం లేదన్నారు. ఫోటో క్యాప్చర్, ఓటీపీ, ఎఫ్ఆర్ఎస్ ద్వారా సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధనలతో అంగన్‌వాడీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమేగాక నిరంతరం గర్భిణీ, బాలింత, పసిపిల్లలకు సేవలందిస్తున్న వారికి వేతనాలు ఇవ్వాలన్నారు. ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు కృష్ణ, రంగన్న, గోపాల్, అంగన్‌వాడీ నాయులు రాఘవేంద్ర, సుగుణమ్మ, చిట్టెమ్మ, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

24వ మహాసభలను జయప్రదం చేయాలి



మాట్లాడుతన్న సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య

ఆస్పరి, ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): కర్నూలులో 9, 10, 11వ తేదీల్లో జరిగే సీపీఐ 24వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య కోరారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాజభరణాలు రద్దు, బ్యాంకు జాతీయకరణ, భూసంస్కరణ చట్టం అమలు కోసం సీపీఐ పోరాటాలు చేసిందన్నారు. ఎందరో ప్రజల, రైతుల సమస్యలకై ప్రభుత్వాలపై పోరా డి విజయం సాధించిందన్నారు. సీపీఐ మహాసభలోల ప్రజలు, రైతులు, అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, మండల కార్యదర్శి విరుపాక్షి, నాయకులు రమేష్, రాజశేఖర్, ఉరుకుందప్ప పాల్గొన్నారు.

రిజర్వాయర్ ఊటనీటితో ఇబ్బందులు పడుతున్నాం

- కలెక్టర్‌కు పందికోన గ్రామస్థుల వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న పందికోన గ్రామస్థులు

పత్తికొండ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): పందికోన గ్రామం పక్కనే ఉన్న రిజర్వాయర్ నుంచి వచ్చే ఊటనీటితో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్థులు అన్నారు. శుక్రవారం పందికోన రిజర్వాయర్ పరిశీలనకు వచ్చిన కలెక్టర్ రంజిత్‌బాషా, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు గ్రామానికి వచ్చారు. ఊట సమస్యను విన్నవించి వారికి వినతి పత్రం అందజేశారు. గ్రామసమీపంలోకి భారీగా చేరుతున్న రిజర్వాయర్ ఊటనీరు భయటకువెళ్లే మార్గంలేకపోవడంతో మురుగునీరుగా మారి దుర్వాసన వెదజల్లుతుందన్నారు. ఊటనీరు గ్రామంలోకి చేరకుండా రక్షణగోడ ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన కలెక్టర్ నిపుణులతో పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్థులు రామానాయుడు, కడవల సుధాకర్, చెన్నం నాయుడు ఉన్నారు.

మాతాశిశు ఆసుపత్రి తనిఖీ

ఆదోని, ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ మాతాశిశు ఆసుపత్రిని కర్నూలు డీసీహెచ్ డా.జఫరుల్లా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో గర్భిణులకు, బాలింతలకు, నవజాత శిశువులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఎక్కువగా నార్మల్ డెలివరీలు ప్రోత్సహించి అందుకు కృషి చేసిన ఆసుపత్రి వైద్యులను అభినందించారు. ప్రజలకు మరింత సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.మాధవీలత, డా.మధుసూదన్ పాల్గొన్నారు.

పురపాలక సందర్శన

ఆదోని టౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని కల్లుబావి ప్రాంతానికి చెందిన ప్రకాష్ నగర్‌లోని పురపాలక పాఠశాలను మునిసిపల్ చైర్ పర్సన్ లోకేశ్వరి, కమిషనర్ కృష్ణతో కలిసి శుక్రవారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న అన్నం ముద్దగా ఉండటం, ఫిల్టర్ చేసిన నీరు ఏర్పాటు చేయకపోడంపై చైర్ పర్సన్ లోకేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలు బాత్రూంలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

ఆదోని అగ్రికల్చర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికరమైన ఆహారం అందుతుందని ఏబీవీపీ జిల్లా జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పేద గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉదయమే కళాశాలకు వచ్చే వారికోసం ఇబ్బందులు ఉండకుండా మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం వల్ల ఎంతో మందికి మేలు చేకూరింది అన్నారు. అనంతరం విద్యార్థినీలతో కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యారంగా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉమామహేష్, నరసింహ పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

తుగ్గలి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): సీపీఐ నిర్వహించే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి నబీ రసూల్, మండల కార్యదర్శి సుల్తాన్ పిలుపునిచ్చారు. శుక్రవారం వారు మాట్లాడుతూ 9, 10, 11 తేదీల్లో కర్నూలులో జరిగే 24వ జిల్లా మహాసభలకు నాయకులు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, వీరారెడ్డి, మద్దిలేటి, పీరా, నరేంద్ర, తదితరులు ఉన్నారు.

ఆదోనిలో పాసింగ్ విధానం ఏర్పాటు చేయాలి

ఆలూరు రూరల్, ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): రైతులకు సంబంధించిన ట్రాక్టర్ల వినియోగదారులకు పాసింగ్ విధానం ఆదోనిలో ఏర్పాటు చేయాలని టీడీపీ రైతు కమిటీ రాష్ట్ర కార్యదర్శి నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్ పాసింగ్ విధానం కర్నూలులో ఏర్పాటు చేయడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆలూరు తదితర ప్రాంతాల నుంచి ట్రాక్టర్ పాసింగ్ కోసం కర్నూలుకు వెళ్లే రైతులకు అదనపు ఖర్చు భారమవుతుందన్నారు. గతంలో రవాణాశాఖ అధికారులు ఆదోనిలో పాసింగ్ విధానం ఏర్పాటు చేయడం వల్ల రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి రైతులకు ఉపయోగపడే విధంగా ట్రాక్టర్ల పాసింగ్ విధానం ఏర్పాటు చేయాలని కోరారు.

18,722 రైతుల ఖాతాల్లో జమ

ఆదోని రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద మండలంలో 18,722 మంది రైతులకు నగదు శనివారం జమ చేస్తున్నట్లు ఏడీఏ బాలవర్ధిరాజు, ఏవో సుధాకర్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ, ప్రతి రైతుఖాతాలో రూ.7వేలు జమ అవుతుందన్నారు.

ఫోటో రైటప్ : 2. గోవర్ధనగిరిలో వారోత్సవాలు నిర్వహిస్తున్న ఫోటో

గోవర్ధనగిరిలో 'తల్లి పాల వారోత్సవాలు'

వెల్దుర్తి, ఆగస్టు 01(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యానికి, రోగ నిరోధకశక్తికి తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని నోడల్ అధికారి డాక్టర్ రఘు అన్నారు. శుక్రవారం గోవర్ధనగిరి గ్రామంలో చేపడుతున్న 'తల్లిపాల వారోత్సవాల' కార్యక్రమం నిర్వహించారు. నోడల్ అధికారి రఘు మాట్లాడుతూ పుట్టిన నాటి నుంచి ఆరు నెలల వరకు తప్పనిసరిగా శిశువు తల్లిపాలు తాపించాలన్నారు. బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండడానికి కావాల్సిన అన్నిరకాల పోషక విలువలు తల్లిపాలలో ఉంటాయన్నారు. తల్లిపాలతో కలిగే ఉపయోగాలపై వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, పర్యవేక్షకురాలు నాగలక్ష్మీ, ఆరోగ్యఅధికారి మనెమ్మ, ఆరోగ్యకార్యకర్త వీణ, ప్రొజెక్షనిస్టు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన కూటమి ప్రభుత్వానికే సాధ్యం

- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్



మాట్లాడుతన్న టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

ఆలూరు, ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): సుపరిపాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. స్పౌజ్ పింఛన్ల ద్వారా ఆలూరు నియోజకవర్గంలో మంజూరైన 599 పింఛన్లను పంపిణీ చేశామన్నారు. సూపర్ సిక్స్‌లో పొందుపరిచిన ప్రతి హామీని సీఎం చంద్రబాబునాయుడు నెరవేరుస్తనానరన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నదని తెలిపారు. శనివారం సాయంత్రం ఆలూరు హనుమాన్ విగ్రహం నుంచి హాలహర్వి వరకు చేపట్టబోయే భారీ బైకు ర్యాలీలో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో టీడీపీ మండల కన్వీనర్ అశోక్, నాయకులు నరసప్ప, కొమ్ము రామంజి, నెట్టప్ప, గుండన్న, రాముయాదవ్, అంజి, ఉలిగప్ప తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు నెట్టికంటయ్య మృతి



నెట్టికంటయ్య (ఫైల్)

మద్దికెర, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొజ్జనాయునిపేట గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు నెట్టికంటయ్య శుక్రవారం మృతి చెందాడు. నెట్టికంటయ్య టీడీపీ పార్టీ అభివృద్ధికి కృషి చేశాడు. టీడీపీ నాయకులు శాంతిరెడ్డి, శేఖర్, కార్యకర్తలు ఆయన భౌతిక కాయనికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

పింఛన్లు పంపిణీ

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 1 తేదీనే పింఛన్లను పంపిణీ చేస్తుందని టీడీపీ నాయకులు అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఆదోని, పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో టీడీపీ నాయకులు, అధికారులు పింఛన్‌దారుల ఇంటి దగ్గర వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్నారని అన్నారు.



పింఛన్లను పంపిణీ చేస్తున్న బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ నాగరాజు గౌడ్



ఆదోనిలో పింఛన్లను అందజేస్తున్న టీడీపీ సీనియర్ నాయకురాలు గుడిసె కృష్ణమ్మ, బీజేపీ సీనియర్ నేత విట్టా రమేష్



మద్దికెరలో...



చెన్నంపల్లిలో కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు



ఆలూరు: అరికెర గ్రామంలో స్పౌజ్ పింఛన్లను పంపిణీ చేస్తున్న ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు

మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఎమ్మిగనూరు టౌన్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి) : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీసీహెచ్ఎస్ జఫ్రుల్లా అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలను తనిఖీ చేసిన సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన డాక్టర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క రోగి చెప్పిన సమస్యను పూర్తిగా విని వాటిని రికార్డు చేసుకోవాలని ప్రతి ఒక్కరు బాధ్యతతో మెలగాలని అన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రైవేట్ ఆసుపత్రికి రెఫర్ చేస్తే సహించమన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ సుధా, డాక్టర్ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ చిరుత సంచారం

గోనెగండ్ల, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని గంజహళ్లి, ఎన్నెకండ్ల గ్రామాల మధ్య శుక్రవారం ఉదయం పంట పొలాల్లో చిరుత సంచరించింది. దీంతో ఉదయం పొలం పనులకు వెళ్లిన రైతులు, కూలీలు భయాందోళనకు గురయ్యారు. పంట పొలాల్లో కనిపించడంతో భయంతో రైతులు తమ గ్రామాల వైపు పరుగులు తీశారు. గత వారం రోజుల నుంచి ఈ రెండు గ్రామాల మధ్యం చిరుత సంచరిస్తోందని ప్రజలు చెప్పారు. గతంలో ఎన్నెకండ్ల గ్రామానికి చెందిన రైతు దున్నపోతుపై దాడి చేసి చంపి తిన్న విషయం విధితమే. గత ఐదు రోజుల క్రితం ఫారెస్టు అధికారులు ఘటనా పరిశీలించి చిరుత ఏమీ చేయదని, జోలికి వెళ్లొద్దని సలహా ఇచ్చి వెళ్లిపోయినట్లు తెలిపారు. అయితే మళ్లీ శుక్రవారం ఉదయం రెండు గ్రామాల మధ్య ఉన్న పంట పొలాలో పనులు చేస్తున్న రైతులకు చిరుత కనిపించడంతో రైతులు దూరంగా పారిపోయారు. ఈ విషయంను గంజహళ్లి గ్రామ సర్పంచ్ రాముడు ఫారెస్టు అధికారులకు సమాచారం అందించారు. అయితే వారు తగు రీతిలో స్పందించలేదని రాముడు ఆరోపించారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

మంత్రాలయం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గిరిజమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నూర్జహాన్ శుక్రవారం తెలిపారు. మూడు నెలల క్రితం జరిగిన సమావేశంలో పలు తీర్మాణాలు, సమస్యలు సమావేశం దృష్టికి తెచ్చినా అవి నేటికి కూడా పరిష్కారం కాక అలంకారప్రాయంగా మిగిలాయి. ఈ సమావేశంలోనైనా సమస్యలపై చర్చ జరిగి మొక్కుబడిగా కాకుండా గ్రామా ల్లో నెలకొన్న తాగునీరు, పరిశుభ్రత, విద్యుత్, సాగునీరు, మరుగుదొడ్లు, డ్రైనేజీ, రోడ్లు, వైద్య, విద్య వంటి సమస్యలు పరిష్కరిస్తారా లేదా మొక్కుబడిగా ముగిస్తారా అన్న సందేహాలు ప్రజాప్రతినిధుల్లో నెలకొంది. చర్చలు జరిపి పరిష్కరించేలా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి



పోస్టరును విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

ఎమ్మిగనూరు రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు కర్నూలు జిల్లాలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న, జిల్లా నాయకులు భాస్కర్‌యాదవ్, మండల కార్యదర్శి రాజీవ్‌లు కోరారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయం ముందు జిల్లా పోస్టర్లువిడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో విజయేంద్ర, నరసింహారెడ్డి, మల్లికార్జునగౌడ్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న డీఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు

ఎమ్మిగనూరు టౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : గ్రామ, మండల, వార్డు స్థాయిలో జరుగు దివ్యాంగుల ప్రత్యేక అవసరాల గుర్తింపు సదస్సును జయప్రదం చేయాలని డీఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ ఈ నెల నుంచి గ్రామ, మండల, పట్టణ వార్డుల్లో దివ్యాంగుల ప్రత్యేక అవసరాల గుర్తింపు సదస్సులను నిర్వహించబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నరసింహులు, చెన్నయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'అలా మాట్లాడడం సరికాదు'

ఎమ్మిగనూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో బీజేపీ కౌన్సిలర్ దయాసాగర్ మరోచోట కూర్చోబెట్టండని కూటమి(టీడీపీ) ప్రభుత్వానికి చెందిన కౌన్సిలర్ ఇసాక్ మాట్లాడడం సరైందికాదని బీజేపీ కో-కన్వీనర్ తొగట నరసింహులు, పట్టణ అధ్యక్షులు కోరిశెట్టి జట్టప్ప, ప్రధానకార్యదర్శి చేనేత శివలు శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కౌన్సిల్ సమావేశంలో ప్రజాసమస్యలగురించి మాట్లాడే సమయంలో ప్రభుత్వానికి అవమానం కలిగించేలా ప్రవర్తించారన్నారు. అందరు కలిసి మెలసి ప్రతిపక్షనేతలకు దీటుగా సమాదానాలు చెప్పాలని సూచించారు. అవివేకంగా మాట్లాడి కూటమి ప్రభుత్వం పరువు తీయొద్దన్నారు.

నీరు వృథా



పైపులైన్ పగలడంతో ఎగిసిపడుతున్న నీరు

కోసిగి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకంలో భాగంగా మూగలదొడ్డి పంప్‌హౌస్‌కు లిఫ్ట్ అయ్యే పైపులైన్ పగిలి నీరు ఎగిసిపడుతోంది. మూగలదొడ్డి గ్రామ సమీపంలో పైపులైన్ పగిలి ఒక్కసారిగా పైపులైన్ వాల్ బయట పడటంతో తుంగభద్ర నది నుంచి పంప్‌హౌస్‌కు లిఫ్ట్ అవుతున్న నీరు ఒక్కసారిగా పెద్ద ఎత్తున పది అడుగుల మేర నీరు పైకి ఉబికిపోతున్నాయి. రైతులు, గ్రామస్థుల సమాచారంతో వెంటనే ఇరిగేషన్ ఏఈ ప్రేమ్ కుమార్ నీటి లిఫ్టింగ్‌ను బంద్ చేయించి త్వరితగతిన మరమ్మతులు చేసి పంప్ హౌస్‌కు నీరు మళ్లిస్తామని తెలిపారు. అయితే తుంగభద్ర నదిలో నీరు పెద్ద ఎత్తున ఉండటంతో లిఫ్టింగ్ వెంటనే నీరు చేయాలని కోరుతున్నారు.

సమయపాలన ఏదీ.. ?

● అంగన్‌వాడీ సెంటర్లలో పౌష్టికాహారం ఇవ్వరు..
● ఐసీడీఎస్ అధికారుల పర్యవేక్షణ కరువు



వందగల్లులో 2 గంటలకే మూసేసిన అంగన్‌వాడీ సెంటర్-2



పౌష్టికాహారం ఇవ్వడం లేదని చెబుతున్న గర్భిణులు, పిల్లలు

కోసిగి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహార సరుకులు గుడ్లు, సరుకులు అందించాల్సిపోయి గ్రామంలో మూడు అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నా సెంటర్-1లో మాత్రం కొంచెం పర్వాలేదనిపించినా రెండు సెంటర్లలో ఎలాంటి పౌష్టికాహార సరుకులు అందించడం లేదని, సమయపాలన పాటించడం లేదని ఊరంత కలిసి ఒకే మాట తెలియజేశారు. మండల పరిధిలోని వందగల్లు గ్రామంలో మూడు అంగన్‌వాడీ సెంటర్లు కొనసాగుతున్నాయి. గ్రామస్థులు అంగన్‌వాడీ సెంటర్లలో సరుకులు పంపిణీ చేయడం లేదని ఆంధ్రజ్యోతి ప్రతినిధికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం మూడు సెంటర్లను విజిట్ చేయగా.. మూడు అంగన్‌వాడీ సెంటర్లకు తాలాలు ఉన్నాయి. ఒకటో సెంటరుకు మాత్రం నేం బోర్డు కనిపిస్తూ భవనం ఉంది. అంగన్‌వాడీ సెంటర్-2, 3లు అద్దె ఇళ్లలో కొనసాగిస్తున్నారు. కనీసం బోర్డు కూడా ఏర్పాటు చేయకపోవడంతో అది ఇళ్లనా, లేక సెంటరా అని గుర్తు పట్టడం కష్టమైంది. ముఖ్యంగా అంగన్‌వాడీ సెంటర్-3లో మాత్రం గర్భిణులకు, బాలింతలకు పిల్లలకు నెలనెలా పౌష్టికాహారం సక్రమంగా అందించడం లేదని, సమయపాలన పాటించడం లేదని అంగన్‌వాడీ టీచర్, ఆయాలపైన వందగల్లు గ్రామానికి చెందిన గర్భిణులు నేలకోసిగి చిన్న ఈరమ్మ, నేలకోసిగి మల్లేషమ్మ, మాలదాసరి లక్ష్మీ, మాలదాసరి లచ్చమ్మ, చిన్న ఈరమ్మ, మల్లేషమ్మ, మాదేవి, రేణుకమ్మ, వెంకమ్మ, గర్భవతులు బాలింతలు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం తమకు సరుకులు కూడా ఇవ్వడం లేదని, పిల్లలను అంగన్‌వాడీ సెంటర్లకు తీసుకెళ్లడం లేదన్నారు. వందగల్లు గ్రామం మొత్తం అంగన్‌వాడీ సెంటర్ల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ సెంటర్లలో ఉండాల్సిన 2-3 ఏళ్ల వయస్సుగల చిన్న పిల్లలు గ్రామంలో వారి ఇళ్ల వద్దనే ఉండటంతో అంగన్‌వాడీ టీచర్ల పనితీరు ఏవిదంగా ఉందో అర్థం అవుతుంది. ఐసీడీఎస్, సీడీపీవో, సూపర్‌వైజర్ల అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల పౌష్టికాహారం అందక గర్భిణులు, బాలింతలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పౌష్టికాహారం అందించడం లేదు



అంగన్‌వాడీ సెంటర్-3లో సక్రమంగా పౌష్టికాహారం అందించడం లేదు. తాను గర్భందాల్చి కాన్పు అయిన ఐదు నెలలకు రెండుసార్లే పౌష్టికాహారం అందించారు. అడిగితే పట్టించుకోరు.

- కోరుకుంద రేణుకమ్మ:

చర్యలు తీసుకుంటాం

వందగల్లు గ్రామంలో సమయపాలన పాటించకుండా గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టిక ఆహారం అందించని అంగన్‌వాడీ టీచర్లకు మెమోలు జారీ చేసి, విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం. మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటాం. సూపర్‌వైజర్లు కూడా అంగన్‌వాడీ సెంటర్లను తనిఖీ చేసేలా ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

● రాజేశ్వరి, సీడీపీవో

రజత గజవాహనంపై ప్రహ్లాదరాయలు



అంబారిపై విహరిస్తున్న ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి) : మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు రజిత గజవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. శుక్రవారం శ్రావణమాస శుద్ద అష్టమిని పురస్కరించుకుని శ్రీ మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాలు, మంగళ వాయిద్యాల మధ్య రజత గజవాహనంపై స్వర్ణ అంబారిలో ప్రహ్లాదరాయలను అధిష్టించి ఆలయ ప్రాంగాణం చుట్టూ ఊరేగించారు.

మంచాలమ్మకు విశేష పుష్పాలంకరణ: వేద పండితుల మంత్రోచ్ఛరణాలు, మంగళవాయిద్యాల మధ్య రాఘవ్రేంద స్వామి మూల బృందావనానికి బంగారు కవచ సమర్పణతో పాటు విశేష పుష్పాలంకరణ, మంచాలమ్మ దేవతకు విశేష పంచామృతాభిషేకం చేశారు. శుక్రవారం శ్రావణ అష్టమి శుభదినాన్ని పురస్కరించుకొని మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఆధ్వర్యంలో మఠం పండితులు బృందావనానికి, గ్రామ దేవత మంచాలమ్మకు సుప్రభాతం, నిర్మల విసర్జనం, క్షీరాభిషేకం, తులసి అర్చన, విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. మంచాలమ్మకు తమలపాకులతో శోభాయమానంగా అలంకరించారు.

పంటలకు విద్యుత్



అగసనూరులో ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన దృశ్యం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కోసిగి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అగసనూరు గ్రామంలో పది రోజులుగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి సుమారు 12 మంది రైతులు తమ పొలాల్లో వేసిన ఉల్లి, మిరప, వరి పంటలు కళ్ల ముందే ఎండిపోతుండటంతో అగసనూరు రైతులు ఆంధ్రజ్యోతిని ఆశ్రయించి తమకు జరుగుతున్న అన్యాయాన్ని మొర పెట్టుకున్నారు. శుక్రవారం ఆంధ్రజ్యోతిలో పంటలు ఎండిపోతున్నాయి.. పది రోజులుగా మరమ్మతులకు నోచుకోని ట్రాన్స్‌పార్మర్.. అగసనూరులో రైతుల ఆవేదన కథనానికి విద్యుత్ ఏడీ శాంతి స్వరూప్, కోసిగి విద్యుత్ ఏఈ వీరేష్‌లు ట్రాన్స్‌పార్మర్‌కు మరమ్మతులు చేయించి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంతో అగసనూరు రైతులు శివన్న, నాగేంద్ర, మల్లేష్, విశ్వనాథ్, నాగరాజు, హనుమప్ప, పెద్దభీమన్న, కరెప్ప.. దేవన్న.. తదితర రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ తమ పంటలకు నీరు కట్టుకున్నారు. ఆంధ్రజ్యోతి కథనం వల్లే తమకు విద్యుత్ అధికారులు ట్రాన్స్‌పార్మర్‌కు హెడ్ ఫీజులు వేసి కనెక్షన్లు ఇచ్చారనీ, ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతికి రుణపడి ఉంటామని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

సత్తా చాటిన గ్రామీణ యువత

ఎమ్మిగనూరు, ఆగస్టు (ఆంధ్రజ్యోతి): పోలీసు కానిస్టేబుళ్ల కొలువుల ఫలితాల్లో గ్రామీణ యువత సత్తాచాటారు. ఎమ్మిగనూరు మండలంలోని ఎర్రకోట గ్రామంలో 6మంది, గుడికల్ గ్రామంలో 5మంది, గార్లదిన్నేలో 3, బనవాసిలో 2, శీరాలదొడ్డిలో 2, బోడబండలో 2, వెంకటగిరిలో 2, చెన్నాపురం, పార్లపల్లి, నక్కలమిట్ట గ్రామాల్లో ఒక్కోక్కరు పోలీసు కొలువులకు ఎంపికయ్యారు.

ఎర్రకోటలో ఆరుగురు ఎంపిక: మండలపరిదిలోని ఎర్రకోట గ్రామంలో ఆరుగురు యువకులు పోలీసు కొలువులకు ఎంపికయ్యారు. ఇందులో ఒకే ఇంట్లో ఇద్దరు అన్నదమ్ములు ఎంపిక కావటం విశేషం. గ్రామానికి చెందిన ప్రభు, వరలక్ష్మీల కుటుంబం పూలవ్యాపారం చేస్తు జీవనం సాగిస్తున్నారు. వీరి కుమారులైన నాగేష్, శివశంకర్ డిగ్రీ వరకు చదివి పోలీసులుగా ఎంపికయ్యారు. నక్కలమిట్టగ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ కుటుంబం బేస్త వెంకటేశులు, రాములమ్మ కుమారుడు బేస్త మలయ్య ఎంపికయ్యాడు. అలాగే ఎమ్మిగనూరు పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ టీ స్టాల్ నడుపుతూ జీవనం సాగిస్తున్న లింగం కుమారుడు శివ తండ్రికి టీస్టాల్ నడపటంలో చేదోడు వాదోడుగా ఉంటు పోలీసు సెలక్షన్స్‌లో సత్తాచాటి కొలువును సొంతం చేసుకోవటంతో పలువురు అబినందిస్తున్నారు.

పెద్దకడబూరు: పెద్దకడుబూరులో సుబాన్‌బీ, కురువ మంచాల రామాంజినేయులు, మండల పరిధిలోని రాగిమాన్‌దొడ్డి గ్రామానికి చెందిన కుమ్మరి రామాంజినేయులు, దొడ్డిమేకల గ్రామానికి చెందిన కురువ వీరేష్, బోయ భాను ప్రియ ఇద్దరు అభ్యర్థులు , కంబళదిన్నే గ్రామానికి చెందిన కోండపల్లి సరిత, మల్లేశమ్మ, జాలవాడి గ్రామానికి చెందిన తాయన్నలు కానిస్టెబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు

జాతీయ ఓసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

● రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న కరుణాకర్ రెడ్డి



మంత్రాలయంలో కరుణాకర్ రెడ్డి

మంత్రాలయం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా ఉన్న అగ్రవర్ణ నిరుపేదలను ఆదుకునేందుకు ఓసీ జాతీయ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జి.కరుణాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాఘవేంద్రస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 6 కోట్ల మందికి పైగా నిరుపేద అగ్రవర్ణాలు ఉన్నారనీ తెలిపారు. జాతీయ ఓసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి అభివృద్ధి కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయించాలని తెలిపారు. నిరుపేద ఓసీలను ఆదుకునేందుకు తక్షణమే రూ.50వేల కోట్లు కేటాయించి అగ్రవర్ణ పేదలకు న్యాయం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న రాజకీయ పార్టీలు, సామాజిక వర్గాల్లో పేదలకు న్యాయం జరగడం లేదన్నారు.

టీడీపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం గ్రామంలోని 40 వైసీపీ కుటుంబాలు టీడీపీలోకి చేరారు. శుక్రవారం మండలంలోని మాధవరం గ్రామంలో టీడీపీనియోజకవర్గం ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి నివాసంలో గుజ్జల వీరేష్, వెంకటేష్, లింగయ్య, రామయ్య, మల్లయ్య, రమేష్, కిష్టప్ప, వెంకటేష్, రాముడు, గురు, రఘు, పెద్దింటి రాము, మల్లయ్య, నరసింహులు, నాగరాజు, యంకుడు, లింగన్నలు వైసీపీ నుంచి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి టీడీపిలోకి చేరుతున్నట్లు వారు తెలిపారు. వీరికి టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి రాఘవేంద్రరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు రఘునాథరెడ్డి, మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణరెడ్డిలు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌతాళం సొసైటీ చైర్మెన్ వెంకటపతిరాజు, డైరెక్టర్లు కురువ వీరేష్, రాజానంద్, మహదేవనాయుడు, రామకృష్ణ పాల్గొన్నారు.

పొలం వద్దకే వెళ్లి బయోమెట్రిక్



విద్యార్థి తల్లితో బయోమెట్రిక్ తీసుకుంటున్న ఉపాధ్యాయుడు భాస్కర్

ఎమ్మిగనూరు రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి థంబ్ అథెంటికేషన్, ఫోన్ నెంబర్ల సాంకేతిక సమస్య ఉన్న వారిని గుర్తించి వారి సమస్యను పరిష్కరిం చేందుకు ఉపాధ్యాయుడు భాస్కర్ పొలంబడి చేపట్టారు గ్రామానికి చెందిన వీరేష్ కుమార్తె అంజలి స్థానిక పాఠశాలలో 3వ తరగతి చదువుతోంది.. వీరేష్ భార్య పొలంలో పనిచేస్తుండగా అక్కడికి వెళ్లి ఉపాధ్యాయుడు థంబ్ అథెంటికేషన్‌ను చేయించారు. ఇలా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికి థంబ్ అథెంటికేషన్ చేయించి వందశాతం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ అథెంటికేషన్‌ను పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

ముమ్మరంగా తనిఖీలు

ఎమ్మిగనూరు రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు మండల పరిధిలో ఆయా గ్రామాల సరిహద్దుల్లో రూరల్ ఎస్ఐ కె.శ్రీనివాసులు శుక్రవారం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. గుడికల్లు గ్రామ సరిహద్దుల్లోని ఎల్ఎల్‌సీ కాలువతో పాటు సంతనాగలాపురం సమీప ప్రాంతాల్లో పోలీసు సిబ్బందితో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సరిహద్దుల్లో అసాంఘిక కార్యక్రమాలకుపాల్పడితే ఉపేక్షించేదిలేదన్నారు.

పండుగలా పింఛన్ల పంపిణీ

పింఛన్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం పండుగలా కొనసాగింది. పాత, కొత్త పింఛన్లను నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. వారు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు.



పెద్దకడబూరులో పింఛన్ పంపిణీ చేస్తున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి



ఎమ్మిగనూరులోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వృద్ధుడికి పింఛన్ అందజేస్తున్న నాయకుడు



మంత్రాలయంలో పింఛన్ అందజేస్తున్న రఘునాథరెడ్డి

పెద్దకడబూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం అని మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులకు రూ 3వేల నుంచి 4 వేల పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందన్నారు. అవ్వతాత కళ్లల్లో ఆనందం చూడటమే కూటమికి ఉన్న ధ్యేయం అన్నారు.పేద వాడి ఆకలి తీర్చేందుకు అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ 5లకే బోజనం ఇస్తున్నామన్నారు. ఒక ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం వేశామన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి, టీడీపి మండల కన్వీనర్ బసలదోడ్డి ఈరన్న, మల్లికార్జున, యేసోబు, సొసైటీ చైర్మన్లు మీసేవా ఆంజనేయులు, నరసప్ప, విష్ణువర్ధన్‌రాజు, గణేష్, హనుమంతురెడ్డి, పురుషోత్తంగౌడ్, మొట్రు రామాంజనేయులు పాల్గొన్నారు.

నందవరం: మండలంలో పింఛన్ల పంపిణి శుక్రవారం జోరందుకుంది. నందవరంలో టీడీపీ జిల్లా ఉపాధ్యాక్షుడు దేశాయి మాదవరావు, మండల పార్టీ కన్వీనర్ కాశీంవలీ, పుష్పావతి మాట్లాడుతూ ప్రతి నెల 1న పింఛన్ అందిస్తు ఇంటి పెద్ద దిక్కుగా సీఎం చంద్రబాబు నిలిచాడన్నారు. ముగతిలో మాజీ జెడ్పీటీసీ ఈరన్నగౌడు, బార్గవ్‌యాదవ్, హలహర్విలో రైస్‌మిల్ నారాయనరెడ్డి, దావీదు, ధర్మాపురంలో గోపాల్, సోమలగూడురులో వెంకట్రామిరెడ్డి, చంద్ర, రామలింగారెడ్డి, మాచాపురంలో పీరసాబ్, వలీ, రంజాన్, నాగలదిన్నెలో ఈరన్న, జబ్బార్, సత్యాన్న, వహబ్, సలీం, శేషాద్రి తిమ్మప్ప పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు మండలం ఎస్.నాగలాపురం గ్రామానికి చెందిన వృద్దుడు మార్కయ్యకు ఆ గ్రామ టీడీపీ అధ్యక్షులు వీరాంజనేయులు వృద్దాప్య పెన్షన్‌ను అందజేశారు. మార్కయ్య అనారోగ్యంతో ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న నాయకులు, సచివాలయ ఉద్యోగిని సరస్వతిలు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పింఛన్‌ను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దస్తగిరి పాల్గొన్నారు.

గోనెగండ్ల: ఏపీ సీఎం చంద్రబాబునాయుడు పేదల పక్షపాతి అని మండల టీడీపీ కన్వీనర్ తిరుపతయ్యానాయుడు, బేతాలబడేసా, సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజినేయులు, అడ్వకేట్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్ల లో కొత్తగా పింఛన్ అందుకున్న లబ్ధిదారులు సీఎం చంద్రబాబునాయుడి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆయన చేసిన మేలు జీవితంలో మరువమని వారు అన్నారు. అలాగే మండల పరిధిలోని పలు గ్రామాలలో మంగవారం సచివాలయం సిబ్బంది పింఛన్‌లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమీ నాయకులు రంగస్వామినాయుడు, బీజేపీ నాయకులు మునిస్వామిగౌడ్, నాయుడు, రహంతుల్లా, జనసేన నాయకులు గానుగబాషా, మాలిక్‌బాషా, వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పింఛన్ సొమ్ముతో అవ్వతాతలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

మంత్రాలయం: రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అమలు చేయాలంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని టీడీపీ నియోజకవర్గ నాయకులు, మాజీ సర్పంచ్ రఘునాథరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మాధవరం గ్రామంలో గ్రామ కార్యదర్శి వేణుగోపాల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పవన్‌కుమార్, ప్రమీల, టీడీపీ క్లస్టర్ ఇంచార్జీ బారికీ ఉరుకుందు, టీడీపీ జిల్లా నాయకులు కమ్మరి ఉరుకుందు, శ్రీనివాసులు, ఎంపీటీసీ కురువ ఈరన్న ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్‌లను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. విజయ్‌కుమార్, రాఘవేంద్ర, మహేష్‌ఆచార్, బూదిరెడ్డి, మహబూబ్‌భాషా పాల్గొన్నారు.

హెచ్ కైరవాడిలో: మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో కొత్తగా పింఛన్ మంజూరై లబ్ధిదారులు గ్రామ సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ప్రభుత్వం ఎర్పడి ఏడాది లోనే మండలంలో జరిగిన అభివృద్ధిని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామాధ్యక్షుడు గురునాథ్‌రెడ్డి, రాజేస్, పెద్దయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు. ఐరన్ బండ గ్రామంలో ఎన్‌టీఆర్ భరోసాపెన్షన్స్‌లను తెలుగుయువత మండల ఉపాధ్యాక్షడు ముల్లా బాషా, అల్లాబకాష్ రామాంజినేయులు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.